RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:260 హైదరాబాద్, శనివారం, 17 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్: భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి () తెలిపారు. హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యుత్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. గత ఏడాదితో



పోలిస్తే 9.8 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని అన్నారు. 2025, 2026లో 18,138 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశారు.

2034 , 2035 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అన్నారు. వచ్చే మూడేళ్లు విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. రైల్వేలైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ లైన్ల ఆధునీకికరణపైన దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదని ఆదేశించారు. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్‌ను తీసుకురావాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

## తీవ్రవాదులు అరెస్ట్.. ఆయుధాలు సీజ్

శ్రీనగర్, మే 16: జమ్మూ కాశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు శుక్రవారం అరెస్ట్ చేశాయి. వీరికి నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలున్నాయని తెలిపాయి. వీరి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకుని.. సీజ్ చేసినట్లు వివరించాయి.




ఈ ప్రాంతంలో వీళ్లు ఉగ్రవాద చర్యలకు పాల్పడడమే కాకుండా.. స్థానికులను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు ప్రోత్సహిస్తున్నారని చెప్పాయి. ఈ ముగ్గురు ముజామిల్ అహ్మద్, ఇషాక్ పండిట్, మున్నీర్ అహ్మద్‌గా గుర్తించామన్నారు. వీరిని మగమ్‌లో అరెస్ట్ చేశామన్నారు.

లష్కరే తోయిబా సంస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న అబిద్ ఖయ్యూమ్ లోన్‌తో నేరుగా సంప్రదింపులు జరిపేంత చనువు వీరికి ఉందని పేర్కొన్నాయి. 2020లో అబిద్ ఖయ్యూమ్ లోన్.. పాకిస్థాన్ పారిపోయి.. లష్కరే తోయిబాలో చేరాడని వివరించాయి. ఇతరు పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తూ.. బద్గాం జిల్లాలోని ప్రజలను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు సన్నాహకాలు చేపడుతున్నాడని తెలిపాయి. అతడి ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో ఈ ముగ్గురు పని చేస్తున్నారని భద్రతా దళాలు వివరించాయి. అయితే వీరిని విచారిస్తున్నామని భద్రతా దళాలు తెలిపాయి.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ ఘటనకు పాకిస్థాన్‌దే బాధ్యత అనేందుకు భారత్ సాక్ష్యాలను సేకరించింది. వీటిని ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాదు.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ సైతం కీలక నిర్ణయాలు చేపట్టింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

అలాంటి వేళ.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను దాడి చేసి.. 100 మందికిపైగా ఉగ్రవాదులను భారత సైన్యం హతమార్చింది. ఈ చర్యకు ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. దీంతో పాక్ సైతం.. తన దేశ సరిహద్దులకు అనుకున్ని ఉన్న భారత్‌లోని పలు రాష్ట్రాలపైకి డ్రోనులు, క్షిపణులతో దాడి చేసింది.

ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. అయితే పహల్గాం ఉగ్రదాడి అనంతరం జమ్మూ కాశ్మీర్‌లోని అన్ని జిల్లాల్లో భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నాయి. ఆ క్రమంలో పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. అలాగే పలువురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సంగతి తెలిసిందే.

## కామన్‌గా చెప్పా..
## నా వ్యాఖ్యలు వక్రీకరించారు

వరంగల్, మే 16: ఫైళ్ల క్లియరెన్స్ కోసం మంత్రులు డబ్బులు వసూలు చేస్తారని.. కానీ తాను అలా చేయను అంటూ తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. మంత్రులపై ఆమె చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారి తీశాయి. అయితే ఈ కామెంట్స్‌పై మరోసారి స్పందించారు మంత్రి కొండా సురేఖ. 'నా వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించారు. మంత్రులు కమిషన్ తీసుకుంటారని కామన్‌గా చెప్పాను. బీఆర్‌ఎస్ పెయిడ్ వాళ్ళు కావాలని దీన్ని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ నేతలు కమిషన్ తీసుకొని పనులు చేశారు. గత బీఆర్‌ఏస్ పార్టీలో మంత్రులుగా పనిచేసిన వాళ్ళు సెల్ఫ్ ఎంక్వైరీ చేయించుకోండి. మంత్రి కాకముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత పెరిగిందో ఎంక్వయిరీ చేయించండి. నిజాలు బయటకు వస్తాయి' అని అన్నారు.

గోరంతలు కొండంతలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పూర్తి వీడియోలు ప్రసారం చేయకుండా ఎడిటింగ్‌తో తప్పుడు ప్రచారాలు చేసి బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మాట్లాడిన దాంట్లో ముందు వెనక కట్ చేసి చిన్న క్లిప్‌ను కావాలని ట్రోల్ చేస్తున్నారన్నారు. కేబినెట్ మంత్రుల మధ్య గొడవలు పెట్టాలని కొందరు కుట్ర చేస్తున్నారని.. పని చేస్తున్న మంత్రులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను పేదలకు అందాలని మాత్రమే సర్కార్ చూస్తోందన్నారు. పారదర్శకంగా ప్రభుత్వం నడుపుతుంటే కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ పరిస్థితులు తయారు చేసింది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమని విమర్శించారు.



ప్రతి చిన్న ఫైల్‌కు డబ్బులు తీసుకున్న తీరు తయారైందన్నారు. గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని ఒక్కో మెట్టు ఎక్కి మంత్రిని అయ్యానన్నారు. తనపై తప్పుడు ప్రచారాలు చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టనని హెచ్చరించారు. గత ప్రభుత్వ పాలనపై బీఆర్‌ఎస్ నేతలు చర్చకు సిద్ధమా.. ఎక్కడికి వస్తారో రండి అంటూ సవాల్ విసిరారు. మంత్రులు తప్పు చేశారని ట్రోల్ చేస్తున్న వాళ్ళు వెంటనే ఆపకపోతే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. బీఆర్‌ఎన్ వాళ్లకు తాము ఏది మాట్లాడినా బూతుగా చూస్తున్నారన్నారు. 'కవిత ఏమంది నాకు ఇల్లేలేదు అన్నారు.. మరి కవితకు ఇంత పెద్ద ఇల్లు ఎలా వచ్చింది' అని ప్రశ్నించారు. ఇలా అవినీతికి పాల్పడి తమ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీన్ని సహించేది లేదని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం?



హైదరాబాద్, మే 16 రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

%ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంపై కూడా మంత్రిమండలి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## భారత్ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది: అమిత్‌షా

న్యూఢిల్లీ: జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కొత్త మల్టీ-ఏజెన్సీ సెంటర్ ను శుక్రవారం నాడు అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణనని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు.

ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది. దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది. అంతర్గత, బహిర్గత ముప్పును అంచనా వేసి, ఆ ముప్పును నివారించేందుకు అవసరమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సత్వర స్పందన మెకానిజం, ఇంటర్-ఏజెన్సీ సినర్జీ మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుందని అంచనా వేస్తున్నారు.

'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన వారి పరామర్శ..

దీనికి ముందు, ఇటీవల ముగిసిన నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన ఐదుగురు భద్రతా సిబ్బందిని అమిత్‌షా పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, క్షేమ సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ట్రౌమా సెంటర్‌లో వీరు చికిత్స పొందుతున్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరెగుట్ట హిల్స్‌లో బలగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మావోయిస్టులపై జరిగిన ఈ అతిపెద్ద ఆపరేషన్ 21 రోజులపాటు సాగింది. పలువురు వాంటెడ్ కమాండర్స్‌తో సహా 31 మంది టాప్ నక్సలైట్లను ఈ ఆపరేషన్‌లో బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఆపరేషన్‌లో అసిస్టెంట్ కమాండంట్ సాగర్ బొరాడే (204 కోబ్రా బెటాలియన్), హెడ్ కానిస్టేబుల్ మునీశ్ చంద్ శర్మ (203 కోబ్రా), కానిస్టేబుల్ ధను రామ్ (204 కోబ్రా), కానిస్టేబుల్ కృష్ణ కుమార్ గుర్జర్ (196 సీఆర్‌పీఎఫ్), కానిస్టేబుల్ సంతోశ్ మురమి (డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్) ఉన్నారు.దేశంలో నక్సల్స్ నిర్మూలనకు చేపట్టిన మిషన్‌లో 'ఆపరేషన్ బ్లాక్‌ఫారెస్ట్' సాధించిన విజయం చారిత్రకమని, ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో 2026 మార్చికల్లా దేశంలో నక్సల్స్ నిర్మూలనకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు.

## ఇక, పాక్ బ్రతుకు బట్టబయలు..
## కేంద్రం కొత్త స్ట్రాటజీ

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ సహా ఇప్పటికే అనేక తక్షణ చర్యలు చేపట్టిన భారత్ ఇప్పుడు కొత్త ఇనీషియేటివ్ తీసుకోబోతోంది. ప్రపంచం ముందు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని బట్టబయలు చేయబోతోంది. పహల్గాంలో 26 మంది ప్రాణాలు బలిగొన్న ఉదంతాన్ని, అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి.. ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత ప్రభుత్వం అన్ని పార్టీల ఎంపీ ప్రతినిధుల బృందాన్ని విదేశాలకు పంపనుంది. కశ్మీర్‌పై పాకిస్తాన్ దురాగతాన్ని తిప్పికొట్టడానికి, పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదాన్ని బహిర్గతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు.

ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యుల (ఎంపీలు) ప్రతినిధులను కీలకమైన ప్రపంచ రాజధానులకు పంపడానికి సన్నాహాలు చేస్తోంది. ఉగ్రవాద దాడులపై భారతదేశ దృక్పథాన్ని ప్రదర్శించడం, నిరంతర సీమాంతర ఉగ్రవాద బాధితురాలిగా భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లని ప్రపంచానికి చాటి చెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడతారు.




దీంతో ఇప్పుడు.. సరిహద్దుల ఆవల నుంచి పుట్టుకొచ్చే ఉగ్రవాదంపై భారత్ తన వాణిని ప్రపంచ దేశాల ముందు బలంగా వినిపించబోతోంది. ఈ దౌత్య ప్రచారానికి మద్దతు ఇవ్వడానికి విదేశాలలో ఉన్న భారత మిషన్లు పార్లమెంటరీ బృందాలతో కలిసి పనిచేస్తాయి. ఈ బృందంలో అధికార బీజేపీ ఎంపీలతో పాటు, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కేంద్రం త్వరలోనే అధికారిక ప్రకటన వెలువరించే అవకాశం ఉంది. భారత్ ఈ తరహా కార్యక్రమం చేపట్టడం ఇదే తొలిసారి.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఆత్మనిర్భర్ భారత్ సైనిక శక్తి

భారత సైన్యం ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఖచ్చితమైన దాడులతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ భారత్ యొక్క రక్షణ విధానంలో కొత్త సిద్ధాంతానికి నాంది పలికిందని అమెరికా యుద్ధ నిపుణుడు జాన్ స్పెన్సర్ అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భారత్ యొక్క సార్వభౌమాధికారం, సైనిక సామర్థ్యం, మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన సంకల్పాన్ని ప్రపంచానికి చాటింది.ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం అత్యాధునిక దేశీయ ఆయుధాలను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని నాలుగు ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని కచ్చితమైన దాడులు జరిపింది. ఈ దాడులు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా నిర్వహించబడ్డాయి, దీనిలో 26 మంది పౌరులు మరణించారు. శాటిలైట్ చిత్రాల ద్వారా దాడుల విజయాన్ని భారత సైన్యం ప్రపంచానికి చాటింది, దీనిలో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు నిర్ధారణ అయింది. ఈ ఆపరేషన్‌లో భారత్ యొక్క సైబర్ యుద్ధ సామర్థ్యం మరియు డ్రోన్ దాడులను తిప్పికొట్టే సాంకేతికత కూడా కీలక పాత్ర పోషించాయి.మొదరన్ వార్ ఇన్‌స్టిట్యూట్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ చైర్‌గా ఉన్న జాన్ స్పెన్సర్, ఆపరేషన్ సిందూర్‌ను భారత్ యొక్క రణనీతి సంయమనం మరియు దృఢత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కొత్త రెడ్‌లైన్‌లను గీసి, వాటిని కఠినంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి, దానికి తగిన ప్రతీకార చర్యలు తీసుకునే భారత్ యొక్క విధానం ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, ఈ ఆపరేషన్‌లో భారత్ ఏ దేశం యొక్క దౌత్య సాయం కోరకుండా, తన సార్వభౌమాధికారాన్ని స్వయంగా కాపాడుకుందని స్పెన్సర్ గుర్తించారు.ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం ఫలితాలు స్పష్టంగా కనిపించాయి. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ రూపొందించిన అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్‌లు, సైబర్ యుద్ధ సాంకేతికతలు ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా పనిచేశాయి. ఆఖీఆూ మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్ యొక్క స్వదేశీ సాంకేతికతలో పరిపక్వతను చాటింది. పాకిస్థాన్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టిన భారత సైన్యం, రక్షణ రంగంలో రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌తో మరింత బలోపేతం కానుంది.ఆపరేషన్ సిందూర్ గురించి భారత్ 70 దేశాల దౌత్యాధికారులకు వివరించింది, దీనిలో రక్షణ నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా కీలక పాత్ర పోషించారు. ఈ బ్రీఫింగ్ ద్వారా భారత్ తన రక్షణ విధానాన్ని మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలను ప్రపంచ దేశాలకు స్పష్టం చేసింది. ఈ చర్య భారత్ యొక్క రణనీతి స్వయంప్రతిపత్తిని మరియు అంతర్జాతీయ సమాజంలో దాని స్థానాన్ని బలోపేతం చేసింది.ఈ ఆపరేషన్ ఫలితంగా పాకిస్థాన్ ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసింది. మూడు రోజుల్లో సుమారు 80 వేల కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా. పాకిస్థాన్ వైమానిక దళాలు, విమానాశ్రయాల మూసివేత, మరియు సైనిక సమీకరణ ఖర్చులు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. రాజకీయంగా కూడా, పాకిస్థాన్ సైనిక మేధావి జనరల్ అసిం మునీర్ అరెస్టు పుకార్లు మరియు అంతర్గత అస్థిరత దాని సవాళ్లను మరింత తీవ్రతరం చేశాయి.ఆపరేషన్ సిందూర్ భారత్ యొక్క రక్షణ సామర్థ్యం, స్వయంప్రతిపత్తి, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన వైఖరిని ప్రపంచానికి చాటింది. జాన్ స్పెన్సర్ విశ్లేషణ ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్‌లో కొత్త రక్షణ సిద్ధాంతానికి బీజం వేసింది, ఇది భవిష్యత్తులో ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి నిర్ణయాత్మకంగా స్పందించేలా చేస్తుంది. ఈ చర్య భారత్ యొక్క సైనిక, దౌత్య, ఆర్థిక శక్తిని ప్రపంచ రాజకీయ వేదికపై మరింత బలోపేతం చేసింది. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ వివిధ వాయు రక్షణ వ్యవస్థల సంక్లిష్ట కలయిక.. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్, రష్యా ా-400 ఇందులో ఒక భాగం మాత్రమే. భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు భారతదేశం అభేద్యమైన రక్షణ కోటను నిర్మించడంలో సహాయపడ్డాయి.భారతదేశంలో డ్రోన్ పరిశ్రమ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. ఆపరేషన్ సింధురలో భారతదేశ డ్రోన్ల సామర్థ్యాలు నిరూపించబడ్డాయి. బెంగళూరుకు చెందిన ఆల్ఫా డిజైన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, పరాస్ డిఫెన్స్, ఐజీ డ్రోన్స్ మొదలైన కంపెనీలు డ్రోన్ తయారీలో ప్రావీణ్యం కలిగి ఉన్నాయి.550 కి పైగా డ్రోన్ కంపెనీలు ఉన్నాయి. 5,500 కంటే ఎక్కువ మంది డ్రోన్ పైలట్లు ఉన్నారు. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.2024-25లో భారత రక్షణ రంగం రికార్డు స్థాయిలో రూ.24,000 కోట్ల ఎగుమతి చేసింది. ఇప్పటివరకు ఇదే అత్యధిక ఎగుమతి. 2029 నాటికి ఎగుమతులను రెట్టింపు చేయడమే లక్ష్యం. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా అవతరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.భారతీయ కంపెనీలు ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, యంఞూ, బాటిల్ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వెహికల్, హై మొబిలిటీ వెహికల్, ఒఅం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్, ఆకాష్ మిస్సైల్ సిస్టమ్, వెపన్ లొకేటింగ్ రాడార్, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో వంటి వివిధ రకాల ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రభుత్వం పరిశోధన-అభివృద్ధి (ఖీడఆ)లో భారీ పెట్టుబడి పెట్టడం, రక్షణ రంగంలోకి ప్రైవేట్ రంగాన్ని బహిరంగంగా ఆహ్వానించడం వల్ల ఈ ఫలితం లభించింది.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

విజయవాడ, మే 16, (

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ - భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

====================

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

విజయవాడ, మే 16,

ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (ఖఓఒం), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు. ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించరా?. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# మన మిత్రలో మరిన్ని సేవలు

విజయవాడ, మే 16,

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి.

వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

## కేంద్ర సంస్థల పనులు ఎప్పుడు...

# 41 సంస్థలు....300 ఎకరాలు

గుంటూరు, మే 16,

రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నలభై ఒక్క సంస్థలకు 300 ఎకరాలు పైగా కేటాయించినా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను పక్కన పెట్టడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ముందుకు రాలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడుస్తున్నా, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రాజధాని పనులకు శంకుస్థాపనచేసినప్పటికీ ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు వాటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మరోసారి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. నేరుగా ఆ యా సంస్థలకు లేఖ రాయాలని భావిస్తుంది.ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని భావిస్తుంది. సత్వరమే కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశముందని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలంటే వాటికి పరిపాలన సంబంధమైన అనుమతులు ఇవ్వాలి. నిధులు కూడా కేటాయించాలి. అందుకే జాప్యం జరుగుతుందని కూడా కొందరు సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని కూటమి పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు కూడా ఆయాకేంద్ర ప్రభుత్వ సంస్థలకు వెళ్లి పనుల పురోగతిని గురించి ప్రశ్నిస్తున్నారని తెలిసింది.రాజధాని అమరావతిలోని తుళ్లూరు, రాయపూడి తదితర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది.కొన్ని స్థ నిర్మాణాలు నిలిచిపోయినవి కూడా ఉన్నాయి. రాయపూడి పరిధిలోని జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు కేటాయించిన రెండు ఎకరాలు స్థలం, ప్రహరీ గోడల వరకే పరిమితమైంది. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కార్యాలయం భవన నిర్మాణ పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో మొత్తం 114 ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం 1,277 ఎకరాలను కేటాయించింది. అందులో 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలు, కార్యాలయాలకు 300 ఎకరాలు కేటాయించింది. స్థలాలు కేటాయించి తొమ్మిదేళ్లు పైగానే అయినా ఇంత వరకూపనులు ప్రారంభించకపోవడంపై విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అమరావతి నిర్మాణాలతో పాటు వీటి పనులను కూడా వీలయినంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలుకోరుతున్నారు. రిజర్వ్ బ్యాంక్, సిఏజి, సిబిఐ, నేవీ, ఆర్మీ, పోస్టల్ , ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసి, ఆయిల్ సంస్థలు, హడ్కో, ఫ్యాషన్ టెక్నాలజీ, కేంద్రీయ విద్యాలయాలు, పలు సాంకేతిక సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి

## మాటల్లో సరే... చేతలేవి...

నెల్లూరు, మే 16,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈసారైనా నాయకులకు గుర్తింపు, గౌరవం ఇస్తారా? అదే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు జగన్ నాయకులకు ప్రజల్లో గౌరవం లేకుండా చేసిపారేశారు. వాలంటీర్లను తెచ్చి పెట్టి ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారు. ఏ పని కావాలన్నా వాలంటీర్లే ఉండటంతో ఎమ్మెల్యేలతో పని లేకుండా పోయింది. తానే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండటంతో ప్రజలకు, నేతలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. జగన్ తనను చూసి జనం ఓటేయాలన్న అత్యాశతో ఎమ్మెల్యేలను గత ఐదేళ్ల పాటు నొక్కి పెట్టారు. అదే ఆయన ఓటమికి కారణమయింది.మొన్నటి ఎన్నికల్లో జనం వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడిగేందుకు కూడా ఎమ్మెల్యేలకు అవకాశం లేకుండా పోయింది. జగన్ ను చూసి ఓటేయాలని అనుకున్నప్పటికీ అంతకు మించి చంద్రబాబు ఎన్నికల హామీలు ఇవ్వడంతో జనం అటువైపు చూశారు. అయినా నలభై శాతం ఓటు బ్యాంకు వైసీపీకి వచ్చింది. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత బలంతో ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. ఎమ్మెల్యేల ప్రమేయం ఉండి ఉన్నా, కార్యకర్తలతో సంబంధాలు న్నా ఇంత పార్టీకి డ్యామేజీ జరిగి ఉండేది కాదన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. జగన్ ఓటమి పాలయిన తర్వాత కూడా తన పద్ధతిని మార్చుకోలేకపోతున్నారంటున్నారు.అధికారంలో లేకపోయినా వైసీపీ స్థానిక నాయకత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసి జనంలోకి పంపితే బాగుంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. అలా జరగకుండా తాను పాదయాత్రతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తేవాలని భావిస్తే మాత్రం మరోసారి భంగపాటు తప్పదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియామకానికి కూడా జగన్ ఆసక్తి చూపడం లేదంటే ఆయన ఇంకా తన ఫొటోను నమ్ముకుని ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లుంది. అదే జరిగితే ఈసారి ఎన్నికల్లోనూ అరకొర సీట్లు వస్తాయని చెబుతున్నారు. జగన్ తాను మారారని చెబుతున్నప్పటికీ చేతల్లో మాత్రం కనిపించడం లేదన్నది వైసీపీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. మరి జగన్ ఇకనైనా మారి నాయకులకు గౌరవం కల్పిస్తేనే అధికారం అందుకునే అవకాశాలుంటయంటున్నారు.

## రైతు సమస్యలను గాలికి వదిలి సంబరాల్లో రాష్ట్ర మంత్రులు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి : అకాలవర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతున్న అన్నదాతను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధు లు, అధికార యంత్రాంగం సంబరాల్లో మునిగి తెలుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతులపట్ల కాంగ్రెస్ నేత వ్యవహరించిన తీరును ఖండించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని ఆవేదన చెందారు. కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్పాలిన్ కవర్ల కొరత, హమాలీల కొరత, తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని ఘాటుగా విమర్శించారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాళుకు రూ.20 మేర కట్టింగ్ చేయడాన్ని తప్పుపట్టారు. మరోవైపు గ్రేడింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఒకే సెంటరు..రెండుసార్లు ప్రారంభం..రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్ మెంట్లకే పరిమితమయ్యారని సురేష్ రెడ్డి ఆరోపించారు. టీ హోటల్లు, పాన్ డబ్బాలు, గట్ల పంచాయతీలతో కాలం వెళ్ళదీస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్ రెడ్డి సెటైర్లు వేశారు. పట్టణం అభివృద్ధి పనులు, బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల జాడే లేదన్నారు. అందాలపోటీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధుల తో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మనసారా నవ్వండి.. బీపీని అదుపులో ఉంచుకోండి

### -నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి సంవత్సరం, రోగులలో హైపర్‌టెన్షన్ పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హైపర్‌టెన్షన్ ఇప్పుడు సాధారణ సమస్యగా మారినప్పటికీ, రోగులలో ఈ వ్యాధి గురించి అవగాహన చాలా తక్కువగా ఉంది. హైపర్‌టెన్షన్ అనేది ధమనుల గోడలపై రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి. హైపర్‌టెన్షన్‌ను సాధారణంగా 140/90 స్థాయి కంటే ఎక్కువగా ఉన్న రక్తపోటు స్థాయిలుగా అర్థం చేసుకుంటారు మరియు స్థాయి 180/120 అయితే అది తీవ్రంగా పరిగణించబడుతుంది. సాధారణంగా, హైపర్‌టెన్షన్ లేదా అధిక రక్తపోటు ఎటువంటి లక్షణాలను కలిగి ఉండవు కానీ చాలా కాలం పాటు చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది వాస్తవానికి గుండె పరిస్థితులు మరియు స్ట్రోక్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది.

అధిక రక్తపోటు అనేది చాలా మంది సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ఒక సాధారణ సమస్య, అయినప్పటికీ, పెరుగుతున్న పని ఒత్తిడి మరియు నిశ్చల జీవనశైలితో, చాలా మంది యువకులు కూడా రక్తపోటుకు గురవుతారు.

వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ ద్వారా 2005లో ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ఉనికిలోకి వచ్చింది. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ అనేది 85 జాతీయ హైపర్‌టెన్షన్ సొసైటీల గొడుగు సంస్థ. అప్పటి నుంచి మే 17ని ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ప్రపంచ హైపర్‌టెన్షన్ డేని విభిన్న థీమ్‌తో జరుపుకుంటారు మరియు కోవిడ్ మహమ్మారిలో రక్తపోటు గురించి రోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం మాత్రమే పెరిగింది. ఈ వార్షిక ఆచారం ద్వారా, వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ తీవ్రమైన పరిణామాలను నివారించడానికి రక్తపోటు యొక్క ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతపై వెలుగునిస్తుంది.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు స్థాయిలు మెయింటైన్ అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం వ్యాధులను దూరంగా ఉంచడంలో చాలా దూరంగా ఉ ంటుంది. ప్రజలు తమ హైపర్‌టెన్షన్ మందులను సాధారణ స్థాయికి చేరుకున్న తర్వాత వారి స్వంతంగా ఆపకూడదని గమనించడం అత్యవసరం. ఇది రోగుల పరిస్థితిని మరింత దిగజార్చుతుంది మరియు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## గంజాయి వద్దనందుకు దాడి

హైదరాబాద్

అత్తాపూర్, సులేమాన్నగర్లో దారుణం చోటుచేసుకుంది. గంజాయిని తమ ఇంట్లో పెట్టుకోవడానికి నిరాకరించినందుకు అజ్జు అనే వ్యక్తి, ఓ యువకుడిపై దాడి చేసి తలపై తీవ్రంగాగాయపరిచాడు. అతడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించిచికిత్సఅందిస్తున్నారు. ఈ ఘటన సులేమాన్నగర్ వాసులను తీవ్రఆందోళనకుగురిచేసింది. స్థానికంగాయువత గంజాయి మత్తులో పడి చెడు

మార్గంలో పయనిస్తున్నారని, వారిని ఈ వ్యసనం నుండి కాపాడాలని పోలీసులను వేడుకుంటున్నారు. ఈ దాడి పై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రైన్ కిందపడిన మృత్యుంజయుడు

షాద్ నగర్

షాద్ నగర్ నియోజకవర్గం తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ లో ఓ పరిశ్రమలో పని చేసే కార్మికుడు బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళేందుకు స్టేషన్ లో రైల్వే లైను దాటుతుండగా నిలిచి ఉన్న గూడ్స్ ట్రైన్ అకస్మాత్తుగా ముందుకు కదలడంతో రైల్వే లైన్ పై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పడుకొనిపోయాడు. గూడ్స్ ట్రైన్ వ్యాగన్ల తోపాటు ఇంజన్ కూడా వెళ్లిపోగా మృత్యుంజయుడు గా ప్రాణాలతో బయట పడ్డాడు.. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది.

## నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.

### వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

కమాన్ పూర్ : సింగరేణి సంస్థఆర్జీ 3 ఏరియా లో కార్మికుల కుటుంబసభ్యులు, పరిసర గ్రామంలోని యువత ఈనెల 18న గోదావరిఖనిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనీ ఐఎన్టియుసి

వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కోరారు.

సింగరేణి ప్రాంతంలో ఏడో తరగతి నుండి పిజీ వరకు చదివిన నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుం దన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయ త్నాలు చేయడం వ్యయ ప్రయా సలతో కూడుకుని, ఉంటోందని, ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, అయన పిలుపు నిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా , పాస్ ఫోటోలు,ఆధార్ కార్డ్ , స్టడీ సర్టిఫికేట్స్ ఒక్కొక్కటి 5 జిరాక్స్ కాపీల చొప్పున తీసుకువెళ్లాలని, తెలిపారు.మరిన్ని వివరాలకు మల్లేష్ 9491144252,

# జీరో గోల్డ్ బిజినెస్ తో నయా దందా

విజయవాడ, మే 16

జిఎస్టీ పన్నులు లేవు, తరుగు ఉండదు.. కారుచౌకగా ఆభరణాలు అని ప్రచారం చేస్తే ఎవరైనా ఎగబడకుండా ఉంటారా? సరిగ్గా ఈ బలహీనత మీదే విజయవాడలో జీరో బిజినెస్ గోల్డ్ దందా నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశపడితే అసలు బంగారానికే ఎసరు పెడుతున్నారు. బెజవాడలో బంగారం కొనే ముందు ఒకటి పదిసార్లు ఆలోచించి కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జిఎస్టీ లేకుండా తరుగు తక్కువకు బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కక్కుర్తి పడితే నిలువునా ముంచేస్తారు. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ మోసాలపై ప్రభుత్వ యంత్రాంగాలు కూడా దృష్టి పెట్టడం లేదు.బంగారం అమ్మకాల్లో వ్యాపారులు రకరకాల లెక్కలు చెప్పి ఆభరణాలకు ధరలు నిర్ణయిస్తుంటాయి. వీటి హేతుబద్ధత గురించి సరైన నిర్వచనాలు మాత్రం ఉండవు.బడా షోరూమ్‌లలో ఆభరణాలను కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ, జిఎస్టీ పేరుతో కొంత అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ క్రమంలో విజయవాడ హోల్ సేల్ మార్కెట్‌లలో కొత్త దందా నడుస్తోంది.బంగారు ఆభరణాల విక్రయాల్లో విజయవాడ గవర్నర్‌పేట మార్కెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు ఉంది. జైహింద్ మార్కెట్‌లో ఉండే బంగారు దుకాణాల్లో గుట్టలుగుట్టలుగా ఆభరణాలను విక్రయిస్తుంటారు.షోరూమ్‌లలో ఉండే డిజైన్ల కంటే వందల సంఖ్యలో ఎక్కువగా ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు ఆభరణాలపై పెట్టుబడి పెట్టే వారు హోల్‌సేల్ బంగారు ఆభరణాల దుకాణాల్లో నగలను కొనుగోలు చేస్తుంటారు. ఈ దుకాణాల్లో నిత్యం కోట్లలో టర్నోవర్ జరుగుతుంది.విజయవాడలో బంగారం కొనేటపుడు కాస్త ముందు వెనుక ఆలోచించి కోవాలి. కార్పొరేట్ షోరూమ్‌ల మాదిరి తాము పన్నులు వసూలు చేయమని స్థానిక వ్యాపారులు ప్రచారం చేసుకోవడంతో ఈ దుకాణాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతుంటాయి.విజయవాడకు చెందిన ఓ మహిళ ఇటీవల జైహింద్ కాంప్లెక్స్ హోల్‌సేల్ ఆభరణాల దుకాణంలో సుమారు రూ.5లక్షల ఖరీదు చేసే ఆభరణాన్ని కొనుగోలు చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఆభరణంపై రుణం తీసుకునేందుకు బ్యాంకును సంప్రదించడంతో దాని విలువ మూడు లక్షలకు మించదని తేల్చడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో దుకాణదారుడిని ప్రశ్నిస్తే కొనుగోలు చేసిన ఆభరణంలో రాళ్ల బరువు మినహాయిస్తే బంగారం బరువు అంతే ఉంటుందని నింపాదిగా చెప్పారు.52 గ్రాముల బరువు ఉన్న ఆభరణానికి రూ.4.94లక్షల ధరగా నిర్ణయించి, బేరసారాల తర్వాత మహిళకు రూ.4.70 లక్షలకు విక్రయించారు. ఆభరణాన్ని విక్రయించే సమయంలో 52.5 గ్రాముల బరువుకు రూ.9వేల చొప్పున ధర వసూలు చేశారు. బ్యాంకులో ఆభరణం విలువను లెక్కించే సమయంలో ఆభరణంలో దాదాపు 13 గ్రాములు రాళ్ల బరువు ఉన్నట్టు అప్రైజర్ తేల్చాడు. బంగారు ఆభరణంలో ఉన్న 9 పెద్ద పూసలు ఒక్కోటి 0.750 మిల్లీ గ్రాములు, మిగిలిన రాళ్లు కలిపి 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటాయని ఆభరణం అసలు బరువు 38 గ్రాముల్లోపు ఉంటుందని లెక్కించాడు.ఈ వ్యవహారంలో 13 గ్రాముల రాళ్ల బరువుకు కూడా రూ.9వేల చొప్పున బంగారం ధరను వసూలు చేసిన దుకాణదారుడు వారికి జిఎస్టీ రూపంలో లబ్ది కలిగించినట్టు నమ్మించాడు. తాను తరుగు రెండు శాతం లోపు మాత్రమే తీసుకున్నామని చెప్పాడు. కొనుగోలు చేసిన ఆభరణం అసలు బరువు లెక్క మాత్రం చెప్పలేదు. బ్యాంకు లెక్కలో 38గ్రాములు మాత్రమే బరువు తేలడంతో హోల్‌సేల్ లెక్క తేల్చాలని బాధితులు దుకాణం యజమానిని ప్రశ్నించారుబంగారు ఆభరణాల తయారీలో తరుగు 18శాతం వరకు ఉంటుందని, మేకింగ్ ఛార్జీలు, డిజైనింగ్ ఛార్జీలు, జిఎస్టీతో పాటు రాళ్ల బరువు క్యారెట్‌లలో లెక్కించినా తాము హోల్‌సేల్‌గా విక్రయించిన ధర కంటే ఎక్కువే అవుతుందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా లెక్కిస్తారని సాధారణ రంగురాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయరని ప్రముఖ దుకాణాలు స్పష్టత ఇచ్చాయి. ఈ క్రమంలో అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.రాళ్ల బరువుతో కలిపి ఆభరణం విలువను లెక్కించడం, హోల్‌సేల్ పేరుతో ఆభరణంలో బంగారం బరువును లెక్కలో చూపకుండా రాళ్ల బరువుతో కలిపి మొత్తం బరువును లెక్కించడంపై పోలీసులు దుకాణదారుడిని ప్రశ్నించడంతో దుకాణదారుడు వివాదాన్ని ముగిస్తామని దారికొచ్చారు. కొనుగోలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని చెప్పడంతో వివాదం ముగిసింది.బంగారు ఆభరణాల కొనుగోలులో ధరల విషయంలో నాలుగైదు చోట్ల విచారించడంతో పాటు ధరను లెక్కించే సమయంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా తెలుసుకోక పోతే నిండా మునుగుతారు. నిత్యం కోట్లాది రుపాయలు లావాదేవీలు జరిగే చోట జిఎస్టీలు, బిల్లులు లేకుండా ఆభరణాల విక్రయాలు యథేచ్ఛగా జరగడం సందేహాలకు తావిస్తోంది.లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖలకు తెలిసే నగరంలో ఈ జీరో బిజినెస్ గోల్డ్ దందా సాగుతుందనే అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడైనా బాధితులు మోసాలను గుర్తించినపుడు వారి డబ్బు వెనక్కి ఇచ్చేసి గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు.సాధారణ రంగు రాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయడం, అదే ఆభరణం బరువుగా నిర్ధారిస్తూ వాటికి సర్టిఫికెట్లను సైతం జారీ చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## బీర్ బాటిల్ లో సిల్వర్ పేపర్

మేడ్చల్

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి అన్నోజి గూడ లోనీ ఎస్వీడీ వైన్స్ లో బీర్ బాటిల్ లో సిల్వర్ పేపర్ దర్శనం ఇచ్చింది.

మండుతున్న ఎండలకు చల్లని బీర్ తాగుదామని వైన్స్ కు వచ్చి బీర్ తీసుకున్న మందు బాబు , బీర్ తీసుకున్న సమయంలో గమనించకుండా బీర్ తీసుకొని తాగెందు కు వెళ్ళాడు..

తాగుదాం అనుకున్న సమయంలో బీర్ లో సిల్వర్ పేపర్ రావడంతో ఆశ నిరాశ అయింది. మీడియా ముందుకు వచ్చేందుకు నిరాకరించిన మందు బాబు. తన తండ్రికి తెలియకుండా బీర్ తాగుదాం అని ఆశపడితే ఆశ నిరాశ అయింది.

# చరిత్ర సృష్టించే విధంగా తెలుగు పండుగ

కడప, మే 16,

చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. తొలిసారి కడపలో నిర్వహిస్తున్న మహానాడుతో రాయల సీమలో నూతన ఎత్సాహం వస్తుందన్నారు.సీమకు సాగు నీళ్లిచ్చి, ఫ్యాక్షన్ ను అంతం చేశామని, పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో సీమ రూపు మారిందని వివరించారు.మే 27, 28, 29వ తేదీల్లో జరుగుతున్న మహానాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న తొలి మహానాడు అని చంద్రబాబు వివరించారు. గతంలో రాయలసీమలో తిరుపతి వంటి చోట్ల మహానాడు నిర్వహించినా....కడపలో తొలిసారి నిర్వహిస్తున్నామని చెప్పారు.అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొని 2024లో అధికారంలోకి వచ్చామని, ఏడాది కాలంలో అనుకున్న దానికంటే మెరుగైన పాలన అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర చర్చ జరగాలన్నారు.రాయలసీమ ప్రజల గుండెల్లో పార్టీ బలంగా ఉందని...దీనికి కారణం తెలుగుదేశం ఆవిర్భావం తరువాత ఆ ప్రాంతంలో వచ్చిన మార్పులే అని అన్నారు. రాయలసీయను పీడిస్తున్న ఫ్యాక్షన్ భూతాన్ని సమూలంగా అంతం చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని...ఫ్యాక్ష న్ పై అత్యంత కఠినంగా వ్యవహరించాం కాబట్టే నేడు సీమ నుంచి ఫ్యాక్షన్ ను పూర్తిగా తరిమేశాం అని సిఎం అన్నారు.టీడీపీ చేపట్టిన చారిత్రాత్మక చర్యలు ప్రజల గుండెల్లో ఉన్నాయని గుర్తు చేశారు. సీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలని మొదట ఎన్టీఆర్ సంకల్పం చేశారన్నారు. హంద్రీనీవా, గాలేరు – నగరి, తెలుగుగంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే అని సిఎం గుర్తు చేశారు.ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తాగు, సాగు నీరిచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సీమలో కరువుకు సమాధానం చెప్పామని....నేడు డ్రిప్ లేని ప్రాంతాన్ని రాయల సీమలో మనం చూడగలమా అని అన్నారు.2014 తర్వాత టీడీపీ పాలనలో రూ.12 వేల కోట్లకు పైగా నిధులను రాయలసీమలోనే సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు పెట్టి గొప్ప ఫలితాలు సాధించామని అన్నారు. ఒకవైపు కరువు సీమను సస్యశ్యామలం చేస్తూ మరోవైపు పారిశ్రామికీకరణకు పెద్దపీట వేస్తున్నామన్నారు.కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్, నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్, కర్నూలులో ఓర్వకల్ హబ్, అనంతపురం జిల్లాలో కియా, విండ్ పవర్, సోలార్ ద్వారా సీమలో ప్రగతిని వేగవంతం చేశామన్నారు. తిరుమల, తిరుపతి అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనే అన్న విషయం అందరికీ తెలుసని సిఎం అన్నారు. కడప, కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే అని గుర్తుచేశారు.టీడీపీ క్యాడర్ మంచి ఉత్సాహంతో పనిచేస్తున్నారని, ఈ సభ ద్వారా రాయలసీమలో నూతన ఉత్సాహం వస్తుందని చంద్రబాబు అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, పరిశ్రమలు, డెయిరీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హార్టికల్చర్ ద్వారా వచ్చే మార్పులతో రాయల సీమ ప్రజలు కోనసీమ రైతులను అధిగమిస్తారని...ఈ ఫలితాలు రానున్న 4 ఏళ్లలో చూస్తామని అన్నారు. పార్టీ నేతలు ఈ అంశాలు అన్నీ ప్రజల్లో చర్చించాలని అన్నారు.మహానాడుకు హాజరయ్యే ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు వసతి, రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాలుగు దశాబ్దాల ప్రయాణంలో సాధించిన విజయాలు, నేడు ప్రభుత్వ విజయాలు మహానాడులో విస్తృతంగా చర్చించాలని సిఎం సూచించారు.మొదటి రోజు పార్టీ పరమైన అంశాలపై, రెండోరోజు ప్రభుత్వ పరంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించాలన్నారు. మూడో రోజు లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఎక్కడ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారుకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అందరికీ అవగాహన కలిగించేలా తీర్మానాలు ఉండాలని చంద్రబాబు తెలిపారు. మినీ మహానాడును ఈ నెల 18, 19, 20వ తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో, 22, 23 వ తేదీల్లో పార్లమెంట్ల వారీగా నిర్వహించాలని చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు.

## పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు

### డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

రంగారెడ్డి

జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే గారితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు.

# అన్నీ పార్టీలు గోదావరి గట్టు రాజకీయాలేనా

కాకినాడ, మే 16,

ఏపీలో ఎక్కడ ఎన్నికలొచ్చినా ఉభయగోదావరి జిల్లాలో నడిచే రాజకీయంపైనే అందరి దృష్టి ఉంటుంది. ఇక్కడ ఎవరు మెజారిటీ సీట్లు సాధిస్తే రాష్ట్రంలో అధికారంలోకి వారే రావడం పరిపాటిగా మారింది. అందుకే మొన్న టిడిపి అయినా, ఆ తర్వాత వైసిపి అయినా, ఇప్పుడు కూటమిలో జనసేన కలిసినా,..ఈ జిల్లాలే టార్గెట్ గా సీట్లు అత్యధికంగా సాధించి అధికారంలోకి వచ్చాయి.అయితే ఇక్కడ గతం ఎంతో ఘన చరిత్ర ఉన్న బీజేపీ..ఇప్పుడు పూర్వ వైభవాన్ని సాధించేందుకు గోదావరి గట్టుపై కాషాయం జండా ఎగరేసేందుకు రాజకీయ వ్యూహాలకు పదును పెట్టిందన్న ప్రచారం ఊపందుకుంది. ఎందుకంటే గోదావరి జిల్లాల్లో వరుసగా కీలక పదవులు ఇస్తూ వస్తున్న బిజెపి అధిష్టానం, పార్టీలో పనిచేసిన సీనియర్ నేతలుగా మాత్రమే కాకుండా ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కో నేతను ఎంచుకొని కీలక సామాజిక వర్గాల్లో పట్టు సాధించే దిశగా ఇక్కడ అడుగులు వేస్తోందట.గోదావరి జిల్లాలో ప్రధానంగా కాపు, కమ్మ, క్షత్రియ సామాజిక వర్గాలతో పాటు బీసీ వర్గం కూడా అత్యధికంగా రాజకీయాల్లో ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీగా కమ్మ సామాజికవర్గానికి చెందిన దగ్గుబాటి పురందేశ్వరి గెలుపొందడం, ఆ తర్వాత ఆమె పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ప్రస్తుతం కీలకపాత్ర పోషిస్తున్నారు. అటు మిత్రపక్షమైన టీడీపీలో కూడా ఇదే సామాజిక వర్గం అత్యధికంగా ఉండడంతో బిజెపికి సపోర్ట్ వచ్చినట్లు అయింది.ఆ తర్వాత అనపర్తిలో కూడా బిజెపి జెండాను ఎగురవేసేందుకు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన గెలిచారు. అటు శ్రీకాకుళం నుంచి ఇటు పల్నాడు వరకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే నల్లమిల్లినే. ఇక నరసాపురం పార్లమెంట్లో పట్టు సాధించేందుకు బీజేపీ క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన భూపతి రాజు శ్రీనివాస వర్మకు నరసాపురం ఎంపీ సీటిచ్చి, ఆ తర్వాత కేంద్ర మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. భీమవరం నుంచి క్షత్రియ సామాజిక వర్గానికి పెద్దపీట వేయడంతో ఆ వర్గం అంతా తొలినుంచి బిజెపివైపే ఉందన్న టాక్ విన్పిస్తోంది.ఇక కీలకమైన కాపు సామాజిక వర్గాన్ని తమ వైపు తిప్పుకునేలా రాజమండ్రికి చెందిన సోము వీర్రాజు వంటి సీనియర్ నేతకు మరోసారి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సీనియారిటీకి పట్టం కట్టింది బీజేపీ. ఇక రాజ్యసభ సీటును పాక సత్యనారాయణకు కట్టబెట్టడంతో గోదావరి జిల్లాలోని బీసీ వర్గాలు ఫుల్ జోష్ లో ఉన్నాయట. పాక సత్యనారాయణ లాంటి మిత్రుడికి న్యాయం చేసేందుకు అటు సోము వీర్రాజు, ఇటు శ్రీనివాస వర్మలు ఇద్దరూ బిజెపి అధిష్టానం వద్ద పావులు కదిపారన్న టాక్ విన్పిస్తోంది.ఇలా కమ్మ, కాపు, క్షత్రియ, రెడ్డి, బిసి సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలకు గోదావరి జిల్లాల నుంచి లోక్ సభ, రాజ్యసభ, కేంద్ర క్యాబినెట్, శాసనసభ, శాసనమండలిలోనూ సముచిత స్థానం కల్పిస్తూ..ఆయా జిల్లాల్లో బీజేపీ బలోపేతానికి పనిచేసేలా చాణిక్యత ప్రదర్శిస్తుందట అధిష్టానం. పొత్తులు ఉన్నా, లేకున్నా రాబోయే రోజుల్లో బిజెపి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తుందట.ఇలా బిజెపి లిస్టులో వరుసగా గోదావరి జిల్లాలోని సీనియర్ నేతలకు అదృష్టం దక్కుతుండడంతో నెక్స్ట ఎవరు, ఎవరిని ఆ అదృష్టం వరించబోతుందని ఇప్పుడు అందరూ చర్చించుకుంటున్నారట. ఎన్డీఏ కూటమి పొత్తులో ఉన్నప్పటికీ పార్టీ బలోపేతానికి ఖచ్చితమైన ప్రణాళికతో దూసుకెళ్తున్న బిజెపి అధిష్టానం..వరుస పదవులు ఇవ్వడం ద్వారా గోదావరి జిల్లాల్లో బలోపేతం అవుతుందా..? గోదారి గట్టుపై కమలం జెండా ఎగరవేయగలుగుతుందా అనేది పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## ప్రేమ పేరుతో అక్కాచెల్లెళ్లను బ్లాక్ మెయిల్

### మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నం

మేడ్చల్

ఘట్కేసర్లో దారుణం జరిగింది. ప్రేమ పేరు తో మైనర్ బాలికను ట్రాప్ చేయాడంతో బాధితురాలు ఆత్మహత్య యత్నాని కి పాల్పడింది. స్థానికంగా వుంటే అవినాష్ రెడ్డి, అక్క చెల్లెలను ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడు. ఇంస్టాగ్రామ్ లో పరిచయమై ఫొటోలు,వీడియో లు దిగాడు. చివరకు తనకు ప్రియురాలి చెల్లెలు తనకు కావాలంటూ అక్క ను అవినాష్ బ్లాక్ మెయిల్ చేసాడు. ఫోటో లు వీడియో లు చూపించి బెదిరింపులకు పాల్పడ్డాడు, ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని వస్తే ఫోటోలు, వీడియోలు డిలీట్ చేస్తానని చెప్పాడు. తప్పని సరి పరిస్థితిలో అక్క తీసుకెళ్లి ఇచ్చింది. చివరకు ప్రియురాలితో చెల్లెను తీసుక రమ్మని చెప్పడంతో ఏం చేయాలో తెలియక మైనర్ బాలిక ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. మైనర్ల తండ్రి తిరుమల రెడ్డి పిర్యాదు తో కేసు నమోదు చేసిన ఘట్కేసర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. .

=======================

# హుజూరాబాద్ లో దొంగ హల్ చల్... ఇంట్లో చొరబడి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిన దొంగ

హుజురాబాద్ మే 16

దొంగకు చెప్పే లాభం అంటారు, అచ్చం అలానే జరిగింది కరీంనగర్ జిల్లా హుజరాబాద్ లో ఓ చోరీ జరిగింది. ద్ కాకతీయ కాలనీ లో రమేష్ ఇంట్లోకి ఓ వ్యక్తి చొరబడ్డాడు. ఇంట్లో ఏమి దొరకనట్లుంది. చివరకు గ్యాస్ సిలిండర్ ను ఎత్తుకెళ్లాడు. గోడ దూకి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిన వ్యక్తి విజువల్స్ సిసి కెమెరా లో రికార్డు అయింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిసి ఫుటెజ్ ఆధారంగా చిల్లర దొంగను పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# ఉపాధి హామీ కూలీలుగా మారిన ఆదర్శ గ్రామ సర్పంచ్ దంపతులు

అదిలాబాద్ మే 16

కేసీఆర్ హాయంలో పల్లె ప్రగతితో దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలిచినా ముఖరా కే గ్రామం నేడు కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడ్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి గ్రామాలకు నిధులు లేక అభివృద్ధి పనులు నిలిచి పోయాయి, కేసీఆర్ పాలనలో నెల నెల గ్రామాలకు నిధులు వచ్చేవి అని, నేడు కాంగ్రెస్ పాలనలో నిధులు లేక గ్రామాలు చెత్త కుప్పలయాయి, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రాక సర్పంచ్ లు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారు, నాడు దేశానికి ఆదర్శం గా నిలిచి రాష్ట్రపతి చేతుల మీదుగా, కేంద్రమంత్రుల చేతుల మీదుగా 5 జాతీయ అవార్డు లు తీసుకున్న ముఖరా కే సర్పంచ్ గాడ్గే మీనాక్షి నేడు కాంగ్రెస్ పాలనలో ఉపాధి హామీలో కూలి పనులకు వెళుంది అంటే కాంగ్రెస్ పాలనలో గ్రామాలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు, కేసీఆర్ హాయంలో చేసిన పనులకు టంచనుగా బిల్లులు వచ్చాయి అని కానీ ఈ కాంగ్రెస్ పాలనలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్తున్నామని ,ఇప్పటికైనా రాష్ట్రం లోని సర్పంచ్, ఎంపీటీసీ ,ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసి గాడ్గే సుభాష్ డిమాండ్ చేసారు

# కొనుగోలు కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యం

మహబూబాబాద్ మే 16

డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయ్యింది. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నెలలు గడుస్తున్న కంటాలు పెట్టక పోవడం తో తడిసి మొలకెత్తడటం తో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు కంటాలు పెట్టిన తర్వాత కూడా ప్రభుత్వం లారీల ద్వారా తరలించక పోవడం తో ఆ భారం కూడా రైతుల పై నే వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తమ గోడు పట్టించుకునే వారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు కల్పించి సకాలంలో ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు..

# తల్లిని వీధుల్లో వదిలేసిన కొడుకులు

మహబూబాబాద్ మే 16

కన్న తల్లిని సాకకుండా కుమారులు బజార్లో వదిలేసిన హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గున్నె పల్లి గ్రామానికి చెందిన రామగిరి లింగమ్మ అనే వృద్ధ మహిళ కు ఇద్దరు కుమారులున్నారు.కుమారులు తన తల్లినివాటాలు వేసుకొని పోషించుకునేలా పెద్ద మనుషుల సమక్షంలో తీర్మానించుకున్నారు. గత కొద్ది రోజులుగా కుమారులు తన బాగోగులు చూడక పోవడం తో పాటు కుమారుల ఇంటికి వెళ్ళిన తల్లిని ఊరు బయట వదిలేసి వెళ్ళాడంతో వృద్ధురాలు బజార్లో కన్నీటి పర్యంతం అయిన తీరు అందరిని కలిచి వేసింది.

వృద్ధాప్యంలో ఉన్న తనకు బుక్కెడు బువ్వ పెట్టేలా చూడాలని ఆమె కోరుతోంది.

# అధికారులపై ఎంపి రఘునందన్ రావు మండిపాటు

సిద్దిపేటదిశ కమిటీ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంపీ నిధుల నుంచి పనులు మంజూరు చేస్తే తనకే తెలియకుండా ఎలా ప్రారంభిస్తారని అసహనం ప్రకటించారు. పనులు మావి డబ్బులు మావి కానీ ప్రారంభాలకు మేము వద్దా అంటూ ఫైర్ అయ్యారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం నేర్చుకోవాలని సలహా ఇచ్చారు. తెలియకుండా పనులు చేస్తే దిశా మీటింగ్ ఎందుకు..? అధికారులు ఎందుకు అంటూ మండిపడ్డారు. మీరే కంప్యూటర్ తో పని చేసుకోండి మాతో పని ఎందుకు ఎంపీగా నేనెందుకు అంటూ ప్రశ్నించారు.

# హాంకాంగ్, సింగపూర్‌లో కోవిడ్ కేసుల

న్యూఢిల్లీ, మే 16

ఆసియా ఖండంలో కోవిడ్?19 మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ వంటి జనసాంద్రత అధికంగా ఉన్న నగరాల్లో కేసులు వేగంగా పెరుగుతున్నాయి. వేడి వాతావరణం సానుకూలంగా ఉన్నప్పటికీ, వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. దీనితో ఆరోగ్య అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ కొత్త వేవ్‌తో ఆసుపత్రుల్లో చేరికలు, తీవ్రమైన కేసులు, కొన్ని ప్రాంతాల్లో మరణాలు కూడా నమోదవుతున్నాయి. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులు బూస్టర్ డోసులు తీసుకోవాలని, ప్రజలు తమ టీకాలను తాజాగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.హాంకాంగ్‌లో కోవిడ్?19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి, ఇది 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న ఈ నగరంలో ఆందోళన కలిగిస్తోంది. హాంకాంగ్ సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ (సీహెచ్‌పీ) కమ్యూనికబుల్ డిసీజ్ బ్రాంచ్ చీఫ్ ఆల్బర్ట్ ఆయు ప్రకారం, మే 3 నుంచి ఒక వారంలో కోవిడ్ పాజిటివిటీ రేటు ఈ ఏడాదిలో అత్యధిక స్థాయికి చేరింది. ఈ వారంలో 31 తీవ్రమైన కేసులు, మరణాలతోసహా నమోదయ్యాయి. ఇది గత రెండేళ్లతో పోలిస్తే తక్కువ అయినప్పటికీ, వైరల్ లోడ్, ఆసుపత్రిలో చేరికలు గణనీయంగా పెరిగాయి. జనసాంద్రత అధికంగా ఉన్న ఈ నగరంలో వైరస్ వ్యాప్తి వేగంగా ఉండటం, సామాజిక దూరం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలను తిరిగి అమలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.సింగపూర్‌లో కూడా కోవిడ్?19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. మే 3 నుంచి ఒక వారంలో కేసుల సంఖ్య 28% పెరిగి 14,200కు చేరగా, రోజువారీ ఆసుపత్రి చేరికలు 30% పెరిగాయి. సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఒక సంవత్సరం తర్వాత ఈ డేటాను విడుదల చేసింది, జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం, కొత్త వేరియంట్లు వంటి కారణాలు ఈ పెరుగుదలకు దోహదపడినట్లు తెలిపింది. అయితే, 2020?21 మహమ్మారి సమయంలో కంటే తీవ్రమైన కేసులు లేదా విస్తృత వ్యాప్తి సూచనలు లేవని స్పష్టం చేసింది. సింగపూర్ అధికారులు ప్రజలను బూస్టర్ డోసులు తీసుకోవాలని, రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు.చైనాలో కూడా కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి, దీనిని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీసీడీసీ) నిశితంగా గమనిస్తోంది. మే 4 వరకు ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది. ఇది గత వేసవిలో నమోదైన గరిష్ట స్థాయివైపు సాగుతోంది. చైనా యొక్క జీరో?కోవిడ్ విధానం ముగిసినప్పటికీ, కొత్త వేరియంట్ల వ్యాప్తి, రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల కేసులు పెరుగుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా అధికారులు టీకా కార్యక్రమాలను ముమ్మరం చేయడం, ఆసుపత్రి సౌకర్యాలను సిద్ధం చేయడం వంటి చర్యలను చేపడుతున్నారుఈ కొత్త వేవ్ సామాజిక, ఆర్థిక రంగాలపై కూడా ప్రభావం చూపుతోంది. హాంకాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కోవిడ్ బారిన పడటం వల్ల తైవాన్‌లోని కావోసియుంగ్‌లో షెడ్యూల్ అయిన కచేరీలను రద్దు చేయాల్సి వచ్చింది, ఇది సాంస్కృతిక కార్యక్రమాలపై వైరస్ ప్రభావాన్ని చూపిస్తుంది. సింగపూర్‌లో ఆసుపత్రి చేరికలు పెరగడం వల్ల ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోంది, ఇది ఆర్థిక కార్యకలాపాలపై, ముఖ్యంగా పర్యాటకం, వాణిజ్య రంగాలపై ప్రభావం చూపవచ్చు. చైనాలో కేసుల పెరుగుదల, సప్లై చైన్‌లపై, అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది, ఎందుకంటే చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ కొత్త వేవ్‌ను ఎదుర్కొనేందుకు ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.బూస్టర్ డోసులు: 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా బూస్టర్ షాట్లు తీసుకోవాలి. హాంకాంగ్, సింగపూర్‌లో టీకా కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం వైరస్ వ్యాప్తిని తగ్గిస్తుంది.ఆసుపత్రి సన్నద్ధత: ఆసుపత్రులు అదనపు బెడ్స్, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాను సిద్ధం చేస్తున్నాయి.పరీక్షలు: స్వీయ?పరీక్ష కిట్లు, రెగ్యులర్ ఆర్‌టీ?పీసీఆర్ టెస్టింగ్‌ను పెంచడం ద్వారా కేసులను త్వరగా గుర్తించవచ్చు.భారత్‌లో ప్రస్తుతం కోవిడ్ కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, ఆసియాలోని ఈ పరిణామాలు భారత ఆరోగ్య వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. భారత్ 2020?2022లో కోవిడ్ మహమ్మారి సమయంలో గణనీయమైన నష్టాన్ని చవిచూసింది, దీనివల్ల టీకా కార్యక్రమాలు, ఆసుపత్రి సౌకర్యాలను మరింత బలోపేతం చేయడం అవసరం. భారత్‌లో కోవాక్సిన్, కోవిషీల్డ్ వంటి టీకాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. కానీ బూస్టర్ డోసులపై ప్రజల్లో అవగాహన పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో టెస్టింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం కీలకం.

# బూట్లు కొనివ్వలేని పాకిస్తాన్ ఆర్మీ

న్యూఢిల్లీ, మే 16,

దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది. భారత్ ప్రధానిని.. పాక్ ప్రధాని కాపీ కొట్టిన విధానం కామెడీగా తాయారైంది. పాక్ పైరసీ వ్యవహారం మరోమారు ప్రపంచదేశాలకు తెలిసిపోయింది..!ప్రపంచదేశాలు సైతం భారత్‌ను టచ్ చేయాలంటే వణికిపోయేలా మోదీ చుట్టూ అలంకరణలా మిగ్-29 యుద్ధవిమానాలతో పాటు శత్రువుల మిసైళ్లను క్షణాల్లోనే గాల్లో ధ్వంసం చేసే ఎ-400. ఇక మోదీ ఆరేంజ్ సీన్లు, స్పీచ్‌లు చూసి నిద్రపట్టని పాకిస్తాన్ ప్రధానమంత్రి.. పైరసీ కాపీలా మారిపోయారు. మోదీ సైనికులను కలిసి ఉత్సాహాన్ని నింపినట్లే.. ఈయన కూడా పాక్ సైన్యాన్ని కలిశారు. అదంపూర్‌లో మోదీ ఏం చేశారో.. షహబాజ్ షరీఫ్ అదే రిపీట్ చేయబోయి కాపీ మాస్టర్‌లా తయారయ్యారు.ఎయిర్‌బేస్‌లో మోదీ ల్యాండైతే? షరీఫ్ మాత్రం చుట్టూ ఎడారిలా ఉన్న ప్రాంతంలో హడావుడి చేశారు. ఓవైపు మిగ్-29, మరోవైపు ఎ-400తో మోదీ కనిపిస్తే.. పాక్ ప్రధాని మాత్రం కూలిపోయిన శకలాలు, పిల్లల ఎగ్జిబిషన్‌కి పెట్టిన డమ్మీ ఆయుధాల్లాంటి వాటితో ఓవరాక్షన్ చేశారు. మోదీ సైనికుల్లో ఒకడిలా కలిపోయిన షేక్ హ్యాండిస్తే, షరీఫ్ సైతం ఈ సీన్‌ని కూడా కాపీ కొట్టి కామెడీ పండించారు. సెల్యూట్ సైనికా? మీ సేవలను దేశం ఎన్నటికీ మరవదికా.. అంటూ మోదీ అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. వందేమాతరం, వందేమాతరం అంటూ సైనికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇక్కడ షరీఫ్ సైతం ఏదో మాట్లాడుతూ? పాక్ సైన్యంతో నినాదాలు చేయించడం హాస్యాస్పదంగా మారింది.మొత్తంగా.. పైన చెప్పుకున్నట్లు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా తయారైంది పాక్ ప్రధాని పరిస్థితి. భారత్ జోలికొస్తే ఊచకోతే.. ఇక బోర్డర్‌లో ఉన్న సామాన్యుడిని సైతం టచ్ చేయలేరంటూ ప్రపంచదేశాలకు తెలిసేలా మోదీ వ్యవహరిస్తే.. సిల్లీగా ఆయనను కాపీ కొట్టి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు పాక్ ప్రధాని. మోదీ టూర్‌లో దేశభక్తి ఉట్టిపడితే.. షరీఫ్ పర్యటనలో మాత్రం ఏం లేకపోయినా హడావుడి చేసినట్లుగా కనిపించింది. టచ్ చేసి చూడు అనేలా మోదీ బ్యాక్‌గ్రౌండ్‌లో మిస్సైల్స్ ఉంటే.. పాక్ ప్రధాని ఆకులు చుట్టిన ఫిరంగి ముందు హల్‌చల్ చేయడం కామెడీగా తయారైంది. ఓవరాల్‌గా ప్రపంచదేశాల ముందు పాక్ మరోసారి నవ్వులపాలైంది.

# తమిళనాడు జీడీపీ అంత లేదు.. పాకిస్తాన్ జీడీపీ

న్యూఢిల్లీ, మే 16,

ఇవన్నీ కూడా దాయాది దేశానికి అచ్చంగా సరిపోతాయి. ఎందుకంటే అక్కడ రోడ్లు లేవు. జనాలకు సురక్షితమైన నీరు అందదు. మూడు పూటల భోజనం దొరకదు. ఇవన్నీ జరగాలంటే ఏదో ఒక దేశం అప్పు ఇవ్వాలి. నమ్మి అక్కడ పెట్టుబడి పెట్టాలి. అవన్నీ జరగాలంటే ముందు అక్కడ ఉగ్రవాదం లేకుండా పోవాలి. అక్కడ ఉగ్రవాదం పోయే పరిస్థితి లేదు. ఉగ్రవాదులు ఆదేశాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదు. పొరపాటున అక్కడ ప్రభుత్వం ఆర్మీకి వ్యతిరేకంగా ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఇక అంతే సంగతులు. ఆ దేశ అధ్యక్షుడు జైలుకు వెళ్తాడు. కర్మ బాగా లేకపోతే కాటికి వెళ్తాడు. ఇక ప్రధానమంత్రి .. మంత్రులు కూడా అదే సత్కారాన్ని పొందుతుంటారు. గతంలో జరిగిన పరిణామాలు ఉగ్రవాద దేశ ఆర్మీ ఎంత దారుణంగా ఉంటుందో నిరూపించాయి. ప్రస్తుత పరిణామాలు కూడా దానినే నిరూపిస్తున్నాయి. అయినప్పటికీ ఆ దేశం మారదు. మారే అవకాశం లేదు. ఒకవేళ మారినప్పటికీ అక్కడి ఉగ్రవాదులు మత చాందసవాదంతో ఆ దేశాన్ని ప్రపంచ పటంలోనే లేకుండా చేస్తారు.ప్రత్యర్థి దేశంతో యుద్ధం చేయాలంటే సత్తా ఉండాలి. అన్నింటికీ మించి ఆర్థికంగా బలం ఉండాలి. ఆయుధ సామాగ్రి దండిగా ఉండాలి. ఇవన్నీ జరగాలంటే ఆదేశంలో పరిపాలన సక్రమంగా సాగుతూ ఉండాలి. పాకిస్తాన్ ఆ విషయాన్ని ఎప్పుడో మర్చిపోయింది. ఉగ్రవాదానికి భూతల స్వర్గం లాగా మారిపోయింది.. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తూ నరకం చూపిస్తోంది. పోనీ వాటిని సక్రమంగా ఖర్చు చేస్తోందా? అంటే లేదు. అక్కడ వసూలు చేసిన పన్నులు మొత్తం ఆర్మీ చేతిలోకి వెళ్తాయి. అవి కాస్త ఉగ్రవాదులకు చేరిపోతాయి. అంతిమంగా పన్నులు చెల్లించిన ప్రజలు మొత్తం సౌకర్యాలు లేక.. నరకం చూస్తారు. వాస్తవానికి పాకిస్తాన్ ఆదాయం ఇటీవల కాలంలో మరింత దారుణంగా పడిపోయింది. ఆ దేశ జిడిపి 397.5 బిలియన్ డాలర్లు మాత్రమే. ఇది మనదేశంలో తమిళనాడు రాష్ట్రానికంటే తక్కువ.. తమిళనాడు రాష్ట్రం జిడిపి 419.5 బిలియన్ డాలర్లు. మనదేశంలో ఒక రాష్ట్రం స్థాయిలో కూడా జిడిపి నమోదు చేయాలని పాకిస్తాన్.. మనకు యుద్ధం చేస్తానంటూ మేకపోతు గాంభీర్యం పలుకుతోంది. చైనా ఇచ్చే చిల్లర పైసల కోసం.. ఇతర దేశాలు ఇచ్చే అప్పు కోసం ఎదురుచూస్తూ కాలం గడుపుతోంది..పోనీ తెచ్చిన అప్పును సక్రమ మార్గంలో ఖర్చు చేస్తోందా అంటే.. అది కూడా లేదు. మొత్తంగా చూస్తే ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాద దేశంగా పేరు.. పర్యాటకులు రావడానికి ఇష్టపడని తీరు.. చివరికి సొంత దేశ పార్లమెంట్ సభ్యులే ఛీ కొడుతున్న విధానం.. ఇదీ ఉగ్రవాద దేశ అసలు ముఖచిత్రం.. ఇది మారుతుందా.. మారే అవకాశం ఉందా.. ఈ ప్రశ్నలకు మారదు.. మారే అవకాశం లేదు అనే సమాధానాలు మాత్రమే వస్తాయి.

=================================అఅ

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహద పడతాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అయన హైదరాబాద్ గాంధీ నగర్ లో అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు

కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ప్లే గ్రౌండ్ల కొరత తీవ్రమైంది. విద్యాసంస్థలు కూడా ఆటలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం చదువుపై మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. జీహెచ్ఎంసీతో పాటు, కొన్ని కాలనీ సంఘాలు ప్లే గ్రౌండ్లను పార్కులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. పార్కుల అవసరం ఉన్నప్పటికీ, పిల్లలకు ఆటల కోసం ఓపెన్ గ్రౌండ్లు అవసరం. ఇవి వారి భవిష్యత్తుకు ఎంతో అవసరం.ప్రభుత్వ స్థలాలను అమ్మకుండా, వీటిని ఓపెన్ గ్రౌండ్లుగా, ప్లే ఏరియాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ స్థలాలు రాబోయే తరాల అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడతాయి. ప్రతి బస్తీ, కాలనీలోని సంఘాలు తమ పరిధిలో ఉన్న ప్లే గ్రౌండ్లను పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలి.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి త్వరలో జరగనున్న స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల మండలం కేంద్రంలో శుక్రవారం ఓ ప్రైవేటు స్థలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది....

పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు టేకుమట్లలో సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 20 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.11,50,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.

టేకుమట్లలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో అతిథులు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఇటు అన్ని కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

మంథని

సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విఘ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

================================

# పాకిస్తాన్ కు తలనొప్పిగా మారిన బెలూచిస్తాన్

లాహోర్, మే 15, (

పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.అది 1540 సంవత్సరం, భారతదేశపు మొట్టమొదటి మొఘల్ పాలకుడు బాబర్ కుమారుడు హుమాయున్, బీహార్‌కు చెందిన షేర్ షా సూరి చేతిలో ఓడిపోయాడు. హుమాయున్ భారతదేశం నుండి పారిపోయాడు. అతను పర్షియాలో అంటే ఇరాన్‌లో ఆశ్రయం పొందాడు. షేర్ షా సూరి 1545లో మరణించాడు. అవకాశాన్ని గ్రహించి, హుమాయున్ భారతదేశానికి తిరిగి రావాలని ప్రణాళిక వేయడం ప్రారంభించాడు. అప్పుడు బలూచిస్తాన్ గిరిజన నాయకులు ఈ ప్రణాళికలో అతనికి సహాయం చేశారు. బలూచ్‌ల మద్దతుతో, హుమాయున్ 1555లో ఢిల్లీపై తిరిగి నియంత్రణ సాధించాడు.1659 సంవత్సరం. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పాలకుడు అయ్యాడు. అతని అధికారం పశ్చిమాన ఇరానియన్ సరిహద్దు వరకు విస్తరించింది. కానీ దక్షిణాన అతను నిరంతరం మరాఠాల నుండి సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు బలూచి అధిపతులు మొఘల్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. బలూచి నాయకుడు మీర్ అహ్మద్ 1666లో ఔరంగజేబు నుండి బలూచిస్తాన్‌లోని రెండు ప్రాంతాలు ? కలాట్, క్వెట్టాను స్వాధీనం చేసుకున్నాడు. నేడు బలూచిస్తాన్ ఉన్న ప్రదేశం చరిత్ర దాదాపు 9 వేల సంవత్సరాల నాటిది. ఆ సమయంలో ఇక్కడ మెహర్‌గఢ్ ఉండేది. ఇది సింధు లోయ నాగరికతలో ఒక ప్రధాన నగరం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం సింధు లోయ నాగరికత ముగిసినప్పుడు, ఇక్కడి ప్రజలు సింధ్, పంజాబ్ ప్రాంతాలలో స్థిరపడ్డారు. దీని తరువాత ఈ నగరం వేద నాగరికత ప్రభావానికి లోనైంది.ఇక్కడ హిందువుల ప్రధాన శక్తి పీఠాలలో ఒకటి ? హింగ్లాజ్ మాతా ఆలయం, దీనిని పాకిస్తాన్‌లో నాని కా హజ్ అని కూడా పిలుస్తారు. కాలక్రమేణా ఈ నగరం బౌద్ధమతానికి ప్రధాన కేంద్రంగా కూడా మారింది. ఏడవ శతాబ్దంలో అరబ్ ఆక్రమణదారులు ఈ ప్రాంతంపై దాడి చేసినప్పుడు, ఇక్కడ ఇస్లాం ప్రభావం పెరిగింది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌లో అతిపెద్ద రాష్ట్రం, దాని భూభాగంలో 44 శాతం ఆక్రమించింది. జర్మనీ పరిమాణంలో ఉన్నప్పటికీ, దాని జనాభా కేవలం 15 మిలియన్లు, ఇది జర్మనీ కంటే 70 మిలియన్లు తక్కువ. బలూచిస్తాన్ చమురు, బంగారం, రాగి మరియు ఇతర గనులతో సమృద్ధిగా ఉంది. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా పాకిస్తాన్ తన అవసరాలను తీర్చుకుంటుంది. అయినప్పటికీ, ఈ ప్రాంతం అత్యంత వెనుకబడింది. బలూచిస్తాన్‌లో పాకిస్తాన్‌పై ద్వేషం పెరగడానికి ఇదే కారణం. పాకిస్తాన్ ఆక్రమణ తర్వాత బలూచిస్తాన్‌లో ఐదు ప్రధాన తిరుగుబాట్లు జరిగాయి. ఇటీవలి తిరుగుబాటు 2005లో ప్రారంభమై నేటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్ సహా మిగతా దేశాల మద్దతును కూడదీసుకుని.. పాకిస్తాన్ పాలకుల్ని కార్నర్ చేయాలన్నది బీఎల్ఏ స్కెచ్చులా కనిపిస్తోంది. ఈ పాచిక కనుక పారితే.. ఆసియా ఖండంలో కొత్త దేశంగా బెలూచిస్తాన్ జెండా ఎగరడం ఖాయం. ఇది మాత్రం పక్కా..!

# పెరుగుతున్న అసంతృప్తులు

హైదరాబాద్, మే 16,

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తోంది. ఆరు గ్యారంటీలు సహా పలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తోంది. గత బీఆర్ఎస్ చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లిస్తూ మరోవైపు..అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ? కష్టాలతో నెట్టుకొస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.ఇదిలా ఉంటే పార్టీలో, పాలనలో అధికార పార్టీ నేతల తీరు మరోరకంగా ఉంది. పవర్ లోకి వచ్చినా?పవర్ లేకుండా పోయిందని కొందరు?ఏళ్ళ తరబడి కంట్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నా..పదవులు రావడంలేదని మరికొందరు?నిత్యం ఇలా అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఇదే ఇప్పుడు సర్కార్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారిందట.అవును గెలిచిన ఎమ్మెల్యేల నుంచి పార్టీలో దశాబ్దాలుగా జెండా పట్టుకుని తిరుగుతున్న వారందరిలో ఇప్పుడు టన్నుల కొద్ది ఆగ్రహావేశాలు, అసంతృప్తి జ్వాలలు..ఆరని కోపాల్ తాపాల్ ఎగిసి పడుతున్నాయట. దీనికి అద్దం పట్టేలా మొన్నామధ్య..నల్గొండ జిల్లాకు చెందని అధికార పార్టీ ఎమ్మెల్యే..సెక్రటేరియేట్ గేట్ ముందు వ్యక్తం చేసిన ఆగ్రహం.ఎమ్మెల్యేగా గెలిచి..నియోజకవర్గ సమస్యల పరిష్కారం చేయలేక పోతున్నానంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు తమ సమస్యలు మంత్రులకు చెప్పినా..అధికారులకు చెప్పినా?ఫైల్ మాత్రం సెక్రటేరియట్ గేట్ కూడా దాటడం లేదని ఊగిపోయిన ఆ సదరు ఎమ్మెల్యే..ఏకంగా తన చేతిలో ఉన్న ఫైల్ ను విసిరికొట్టి తన ఆగ్రహాన్ని కొంత చల్లార్చుకున్నారట. ఇదే పరిస్థితి అధికార పార్టీలో ఉన్న మెజారిటి ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్నారని టాక్.ఇక గెలిచిన హస్తం పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంటే.. పార్టీ పదవులకోసం గాంధీభవన్ లో నేతలు ధర్నాలకు దిగుతున్నారు. ఏకంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు..పార్టీ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని గాంధీభవన్ లో ధర్నాకు దిగడం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాదు పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్, సీఎం, కొందరు మంత్రులు తమ వారికే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె బహిరంగంగా టార్గెట్ చేయడంతో అధికారంలో ఉన్న హస్తం పార్టీ పరువు గాంధీభవన్ గేట్ దాటిందనే చర్చ నడుస్తోంది.పార్టీ కార్యవర్గంలో కూడా పార్టీకి పనిచేసిన వారికి కాకుండా..పదవుల్లో ఉన్న కొందరు? తమ వారికి పంచుతారని..పార్టీ ఎంపికను తప్పుబడుతూ సునీతా రావ్ రేపిన మంటలు హస్తం పార్టీ పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారిందట. ప్రెసిడెంట్, సీఎం వాళ్ల మనుషులకే పదవులు ఇచ్చుకుంటే మరి పార్టీలో మిగతా వారి పరిస్థితి ఏంటంటూ గాంధీభవన్ లో కొందరు సీరియర్ నేతలు లోలోపల గొనుక్కొంటున్నారట.వీరి పరిస్థితి ఇలా ఉంటే..ఏడాదిన్నర అయినా..పూర్తి కెబినెట్ ను విస్తరించకపోవడంపై సీనియర్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఖాళీగా ఉన్న ఆరు బెర్త్ లకు డజన్ మంది ఎమ్మెల్యేలు గురి పెట్టుకుని కూర్చున్నారు. ఎవరికి వారు ఢిల్లీ పెద్దలను, సీఎం, సీనియర్ మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. కులాలు, ప్రాంతాలు, ఆర్థిక, అంగ బలం.. ఇలా తమ క్వాలిటిస్ ను ఢిల్లీ పెద్దల చెవికి తాకేలా ఎవరికి వారు లాబీయింగ్ చేసుకునే పనిలో ఉన్నారు.ఇంత జరుగుతున్నా క్యాబినెట్ విస్తరణపై ఢిల్లీ నుండి గ్రీన్ సిగ్నల్ డైలీ సీరియల్ ను తలపిస్తుండటంతో కొందరు బయటికి అసంతృప్తిని వెళ్లగక్కుతుంటే..మరి కొందరు లోలోపలే అసంతృతో రగిలిపోతున్నా.. గాడ్ ఫాదర్లను నమ్ముకుని పెదవి దాటనీయడం లేదు.ఖాళీ ఖజానాతో..కష్టాలకు ఓర్చీ పాలన సాగిస్తున్నా.. వీటిని పట్టించుకోకుండా పదవులకోసం, నేతలు ఇంతగా పాకులాడుతారా..? ప్రభుత్వాన్ని ఓన్ చేసుకోకపోతే ఎలా?? ప్రభుత్వం అంటే తానొక్కడినే కాదని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకి నొక్కి చెప్తున్నారట. ఇలాగైతే ఎలా అంటూ సీఎం సైతం అసంతృప్తితో ఉన్నారన్న టాక్ విన్పిస్తోంది.ఇలా మొత్తానికి అధికార పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి నుండి మొదలుకొని ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు?ఇలా అందరిలో..సంతృప్తి లెవల్ తగ్గిపోయి.. అసంతృప్తి జ్వాలలు మాత్రం ఎగిసెగిసి పడుతున్నాయట. మరి వీటికి ఢిల్లీ పెద్దలు ఎలా బ్రేకులు వేస్తారో చూడాలి మరి.

# అమల్లోకి రానున్న ఇందిరా జలసిరి పథకం

మహబూబ్ నగర్ మే 16,

రైతు భరోసాపై ఇటీవల శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా పోడు రైతులకు తీపి కబురు చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన 2.10 లక్షల మంది రైతులకు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా 6 లక్షల ఎకరాల మేర పోడు రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందించనున్నారు. ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కోసం వచ్చే ఐదేళ్లలో (ఈ ఆర్థిక ఏడాది నుంచి 2029-30 వరకు) దాదాపు రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సంవత్సరంలో సర్కార్ రూ.600 కోట్ల ను ఖర్చు చేయనుండగా, వచ్చే ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు రూ.3వేల కోట్ల చొప్పున పోడు పట్టాలు పొందిన రైతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను ప్రభుత్వం వినియోగించనుందని సమాచారం. రాష్ట్రంలోని పోడు పట్టాల రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ స్కీమ్ అమలు చేయాలని భావిస్తోంది. పోడు పట్టాలు పొందిన రైతులకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు అనుమతులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ స్కీమ్ ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూముల్లో బోర్లు వేయడం, వాటికి సోలార్ పంపు సెట్లు అందించడం లాంటి మరెన్నో మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. పోడు రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా, ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించనుంది. గిరిజనులపై ఎలాంటి బారాన్ని మోపడం లేదని అధికారులు తెలిపారు. మండలాల వారీగా మే 25వ తేదీ వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు సిద్ధం చేయాలి. జిల్లాస్థాయిలో మే 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు సైతం ఖరారు చేయాలి. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు పోడు భూముల అభివృద్ధి, బోరుబావుల ఏర్పాటు, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి.. ఉద్యాన పంటల పనులు చేసి, యూనిట్ల వినియోగపత్రాలను సమర్పించాలని ప్లాన్ చేశారు.

# నేడు ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 17న నిర్వహించబడుతుంది. సాంకేతికత (టెక్నాలజీ) ద్వారా వచ్చే అవకాశాలపై అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.టెలి కమ్యూనికేషన్ దినోత్సం: మొదటిసారిగా మే 17, 1968లో ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం జరుపుకున్నారు. మే 17న అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ స్థాపించారు. అలాగే మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ పై 1865 మే 17న పారిస్‌లో సంతకం చేశారు. అందువల్ల మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా ప్రకటించారు.సమాచార సొసైటీ దినోత్సవం: 2005లో ట్యూనిస్‌లోని ఇన్ఫర్మేషన్ సొసైటీపై ప్రపంచ శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ సమాచార సొసైటీ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానం ద్వారా ప్రకటించబడింది.2006, నవంబరులో టర్కీలోని అంటాల్యాలో జరిగిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్లీనిపోటెన్షియరీ కాన్ఫరెన్స్ లో ఈ రెండింటిని కలిపి ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించబడింది.సుదూర ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గంచేలా కమ్యూనికేషన్‌ని వ్యాప్తి చేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. మన జీవితంలో కమ్యూనికేషన్ ఎంత కీలకమైనదో అవగాహన పెంచడం, ఈ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం వంటివి ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు.

# అకాల వర్షాలతో రైతులు ఆగమాగం

సంగారెడ్డి మే 16,

వేసవిలో అకాల వర్షాలు అన్నదాతను ఆగం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తి కాక పోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి.

సంగారెడ్డి జిల్లా అందోల్ లో ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షా నికి ఐకెపి సెంటర్,లలో ఆరబెట్టిన వరి ధాన్యం వరద నీటిలో కొట్టుకు పోయింది.ఐకెపి అధికారుల నిర్ల క్ష్యం సకాలంలో వడ్లు తూకం వేసి కొనుగోలు చేస్తే రైతులకు టార్పరిన్ కవర్లు అందజేసి ఉంటే ధాన్యం తడిసేది కాదని రైతులు ఆందోళన చెందుతున్నారు.జోగిపేట వ్యవసా య మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన వడ్లు పూర్తిగా వర్షానికి తడిసి కాలువల్లో వడ్లు కొట్టుకుపోయాయి.చింతకుంట రోళ్ళపాడ్ డాకూర్ ఇలా పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి వరి ధన్యం పూర్తిగా తడిసిపోయింది.ప్ర భుత్వం తడిసిన ధాన్యాన్ని కొను గోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అన్నవరం సత్య దేవుని సన్నిధిలో అపచారం

## డస్ట్ బిన్ లో మద్యం సీసాలు ప్రత్యక్షం

అన్నవరం మే 16,

అన్నవరం దేవస్థానంలో అపచారం జరిగింది. సత్యదేవుని సన్నిధిలో ఉన్న డస్ట్ బిన్ లలో ఖాళీ మద్యం సీసాలు( బీరుసీసాలు)కనిపించాయి. కొండ పైన ఇఓ కార్యాలయం ఎదుట వున్న, ఇఓ, చైర్మన్, కార్ పార్కింగ్ వద్ద ఈ అపచారం చోటు చేసుకుంది. అన్నవరం దేవస్థానం లో భద్రతాసిబ్బంది లోపమో?? అధికార్లు నిర్లక్షమో... సత్యదేవుని సన్నిధిలో పూర్తిగా పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయి. దేవస్థానం నిఘా విభాగం అధికారులు మొద్దు నిద్రపోతున్నారని పలువురు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఏపీలో ఉద్యోగుల బదిలీలపై మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి మే 16,

ఏపీలో ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వంమార్గదర్శకాలు జారీ చేసింది. మే 16 నుండి జూన్ 2 వరకు రాష్ట్రం లో ఉద్యోగుల బదిలీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఒకే చోట 5 ఏళ్ళు గడిచిన రాష్ట్ర ఉద్యోగులకు ఖచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పదోన్నతి పొంది ఒకే ప్రాంతంలో ఐదేళ్లు పూర్తి చేసినా బదిలీలు వుంటాయి. ఐదేళ్ళు లోపు ఉన్న ఉద్యోగులకు వ్యక్తిగత విన్నపం మేరకు బదిలీలు జరుగుతాయి. వచ్చే ఏడాది మే 31 లోపు రిటైర్మెంట్ ఉండే ఉద్యోగులకు బదిలీ నుండి మినహాయింపు ఇచ్చారు.

అంధుల ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత ఇచ్చారు. మానసిక రుగ్మత ఉన్న పిల్లల తల్లిదండ్రుల కు వినతి మేరకు బదిలీల్లో ప్రాధాన్యత వుంటుంది. ట్రైబల్ ఏరియాలో రెండేళ్ల కంటే ఎక్కువ కాలం పని చేసిన ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు.

మెడికల్ గ్రౌండ్ లో బాగంగా బదిలీల్లో వినతి మేరకు బదిలీలుంటాయి. వితంతు ఉద్యోగుల కు బదిలీల్లో వారి వినతి మేరకు ప్రాధాన్యత ఇస్తారు. స్పౌజ్ ఉద్యోగుల కు బదిలీ లో ఒకే చోట లేదా దగ్గరి ప్రాంతాల్లో బదిలీ చేసేలా ప్రాధాన్యత ఇస్తారు.

==============================

# ఆ ఇద్దరి మధ్య చిచ్చు రేపిన ఉపాధి హామీ పథకం పనులు

## అడ కత్తెరలో పోక చెక్కలా అధికార యంత్రాంగం

నల్గోండ్ మే 15, (

నల్గొండ జిల్లాలో ఇద్దరు కీలక నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఒకరు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటే, మరొకరు రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రిగా కొనసాగుతున్నారు. వీరి మధ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చిచ్చు రేపాయి. ఇన్నాళ్లు చాప కింద నీరులా కొనసాగిన ప్రోటోకాల్ పంచాయితీ, ఇప్పుడు ఉపాధి హామీ పనుల వ్యవహారంతో ఒక్కసారిగా భగ్గుమంది. జిల్లా సీనియర్ నేత తన అనుచరులకు పనులు ఇప్పించుకోవడం మంత్రికి ఆగ్రహం తెప్పించింది. దీంతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు అడకత్తెరలో పోకచెక్కలా మారారు.

నల్గొండ జిల్లా రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గుత్తా సుఖేందర్ రెడ్డి పలుమార్లు ఎంపీగా, ఎమ్మెల్సీగా, ప్రస్తుతం శాసన మండలి చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేసి, 2019లో భువనగిరి ఎంపీగా గెలిచి, తిరిగి 2023లో నల్గొండ ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం రేవంత్ ప్రభుత్వంలో కీలక శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. మూడు దశాబ్దాలుగా నల్గొండ జిల్లాలో వీరిద్దరి మధ్య విభేదాలు నివురుగప్పిన నిప్పులా కొనసాగుతూనే ఉన్నాయి.

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల విషయంలో నల్గొండ నేతలు పంతాలకు పోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నియోజకవర్గంలో మాస్ లీడర్గా ఉన్నారు. 2023 ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి, ఆయన వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మద్దతు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో అమిత్ రెడ్డికి డైరీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ నాయకులు, కార్యకర్తలను మంత్రి కోమటిరెడ్డి పట్టించుకోవడం లేదని గుత్తా వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు, నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనుల ప్రొసీడింగ్స్ రద్దు అంశం వారి మధ్య మరింత చిచ్చు రేపింది. ఎమ్మెల్సీగా, శాసన మండలి చైర్మన్గా నల్గొండ జిల్లాలో ఏ నియోజకవర్గంలోనైనా పనులను ప్రతిపాదించే హక్కు తనకు ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి వాదిస్తున్నారు. అయితే, తనకు కనీస సమాచారం లేకుండా ప్రతిపాదనలు ఎలా ఆమోదిస్తారని మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన అనుచరుల కోసం కోట్ల రూపాయల అంచనాలతో ఉపాధి హామీ నిధులతో పనులను ప్రతిపాదించారు గుత్తా. నల్గొండ నియోజకవర్గంలో కోటి 50 లక్షలు, నకిరేకల్ నియోజకవర్గంలో 70 లక్షలు, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో 80 లక్షల పనులకు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ద్వారా జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రతిపాదనలు పంపగా, ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. తర్వాత మంత్రి తుమ్మల ఆదేశాలతో కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీంతో ఆగ్రహించిన మంత్రి కోమటిరెడ్డి కలెక్టర్ పై సీరియస్ అయ్యారు. మంత్రి ఆదేశాలతో ఆ మూడు కోట్ల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. తన ప్రతిపాదనలు రద్దు చేయడాన్ని సీరియస్గా తీసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీ సెక్రటరీతో జిల్లా కలెక్టర్ త్రిపాఠికి నోటీసులు జారీ చేయించారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ను ఆదేశించారు. దీంతో అలర్ట్ అయిన మంత్రి కోమటిరెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయ్యారు. చివరకు తుమ్మల నాగేశ్వరరావు గుత్తాను ఒప్పించి శాంతింపచేసే బాధ్యత తీసుకున్నారు. అయితే, జిల్లా కలెక్టర్ తన ఛాంబర్కు వచ్చి వివరణ ఇవ్వాలని గుత్తా పట్టుబట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమీక్ష సమావేశానికి హాజరైన కలెక్టర్, తర్వాత గుత్తా ఛాంబర్కు వెళ్లి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

ఉపాధి హామీ పనుల వివాదంతో నల్గొండలో గుత్తా సుఖేందర్ రెడ్డి వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగా రాజకీయాలు మరింత వేడెక్కాయి. వీరిద్దరి జోక్యంతో అధికారులు కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముఉ కోపం అన్నట్లుగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అక్కడి అధికార యంత్రాంగం పనిచేస్తోంది.''ఈ ఉపాధి హామీ పనుల రగడ ఇంతటితో ఆగుతుందా? మరేదైనా పొలిటికల్ టర్న్ తీసుకుంటుందా వేచి చూడాల్సి ఉంది.

# బ్లాస్టింగ్ లతో ఇళ్లు ధ్వంసం

పెద్దపల్లి మే 16, పెద్దపల్లి జిల్లా, రామగిరి మండల పరిధిలోని సింగరేణి ఏరి యా ఆర్జీ-3, ఓసిపీ-2 లో పనులు నిర్వహిస్తున్న ప్రాంతానికి సమీపం లో ఉన్న నాగేపల్లి గ్రామంలో సింగ రేణి బ్లాస్టింగ్ బీభత్సం సృష్టించిం ది. ఇండ్లపై పడ్డ బ్లాస్టింగ్ బండలతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బాల్టిం గ్ బండలు రేకులు , పెంకుల ఇండ్ల పై బ్లాస్టింగ్ బండలు ప్రజల ఇండ్లపై పడడంతో పలువురు గాయల పాల య్యారు.అనుమతి లేని ప్రదేశంలో అధికారుల అత్యుత్సాహంతో పాల్పడిన బ్లాస్టింగ్ వ్యవహారం పర్సర గ్రామ ప్రజల ప్రాణం మీదికి వచ్చిందని గ్రామ ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర గల సింగరేణి సంస్థ, అనుమతులు లేని ప్రదేశంలో బ్లాస్టింగ్ నిర్వహించడం, పరిసర గ్రామ ప్రజల ఇండ్లపై బండలు పడడం స్థానికంగా కలకలం రేపింది. ఈ చర్యతో గాయాల పాలైన ప్రజ లు,మంథని పెద్దపల్లి రహదారిపై ధర్నా నిర్వహించినట్లు సమాచా రం.ఈ చర్య పై సంబంధిత అధి కారులపై విచారణ జరిపి విధుల నుండి తొలగించాల్సిన అవసరం ఉందని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ టాప్ కేసీఆర్ ప్రభుత్వానికి కేంద్రం కితాబు

హైదరాబాద్, మే 16, (న్యూస్ పల్స్)

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన పురోగతి సాధించి, దక్షిణ భారతదేశంలో కేరళ తర్వాత రెండవ స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2019?2021 నమూనా నమోదు వ్యవస్థ (ఎస్ఆర్ఎస్) గణాంక నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించి అద్భుత పనితీరు కనబరిచింది. ఈ విజయం రాష్ట్రంలో అమలైన ఆరోగ్య కార్యక్రమాలకు, ముఖ్యంగా గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు నిదర్శనంగా నిలుస్తుంది.ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్)లో తెలంగాణ 45తో దక్షిణ భారతదేశంలో కేరళ(20) తర్వాత రెండో స్థానంలో ఉంది. దేశ సగటు ఎంఎంఆర్ 93గా ఉండగా, దక్షిణ భారత సగటు 47గా నమోదైంది. ఇతర దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63)తో పోలిస్తే తెలంగాణ గణనీయంగా మెరుగైన స్థితిలో ఉంది. ఉత్తర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ (175), ఛత్తీస్‌గఢ్ (132), ఉత్తరప్రదేశ్ (151)లతో పోల్చినప్పుడు తెలంగాణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ శ్లాఘనీయమైన పనితీరును కనబరిచింది.

శిశు మరణాల రేటులో గణనీయమైన తగ్గుదల

శిశు మరణాల రేటు (ఐఎంఆర్) విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశ సగటు (27) కంటే మెరుగైన పనితీరును చూపింది. తెలంగాణలో ఐఎంఆర్ 20గా నమోదైంది, ఇది కేరళ(6), తమిళనాడు(12), కర్ణాటక(17), ఆంధ్రప్రదేశ్(22)తో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు ఐఎంఆర్ 39గా ఉండగా, 2021 నాటికి ఇది 20కి తగ్గడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో ఐఎంఆర్ 23, పట్టణ ప్రాంతాల్లో 16గా నమోదైంది, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవల సమర్థతను తెలియజేస్తుంది.ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటు(అండర్?5 మోర్టాలిటీ రేట్)లో కూడా తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించింది. 2014?15లో ఈ రేటు 41గా ఉండగా, 2021 నాటికి 22కి తగ్గింది, ఇది దేశ సగటు(31) కంటే మెరుగైన స్థితిని సూచిస్తుంది. దక్షిణ రాష్ట్రాల్లో కేరళ(8), తమిళనాడు (14) తర్వాత తెలంగాణ ఈ విషయంలో మూడో స్థానంలో నిలిచింది.మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో సాధించిన ఈ విజయం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాల ఫలితంగా చెప్పవచ్చు. కేసీఆర్ కిట్ పథకం, ఆరోగ్యశ్రీ, గర్భిణీ సంరక్షణ కేంద్రాల బలోపేతం, గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల, పోషకాహార కార్యక్రమాలు వంటి చర్యలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందించిన పోషకాహారం, టీకాల కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో సమర్థవంతమైన సేవలు ఈ రేట్ల తగ్గింపునకు దోహదపడ్డాయి.

తెలంగాణ ఆరోగ్య సంరక్షణ విజయాలు దక్షిణ భారత రాష్ట్రాలతో పోల్చినప్పుడు మరింత స్పష్టమవుతాయి.

తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్): కేరళ (20), తెలంగాణ (45), ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63).

శిశు మరణాల రేటు (ఐఎంఆర్): కేరళ (6), తమిళనాడు (12), కర్ణాటక (17), తెలంగాణ (20), ఆంధ్రప్రదేశ్ (22).

ఐదేళ్లలోపు మరణాల రేటు: కేరళ (8), తమిళనాడు (14), తెలంగాణ (22).

ఇంకా మెరుగుపరిచే అవకాశాలు..

ఈ గణాంకాలు తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో సాధించిన స్థిరమైన పురోగతిని సూచిస్తాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమతుల్య ఆరోగ్య సేవలను అందించడంలో రాష్ట్రం విజయవంతమైంది.

తెలంగాణ రాష్ట్రం ఈ విజయాలను కొనసాగించడానికి, మరింత మెరుగైన ఆరోగ్య సేవలను అందించడానికి కొన్ని అదనపు చర్యలు చేపట్టవచ్చు.

గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల విస్తరణ: గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్యను మరింత పెంచడం.

వైద్య సిబ్బంది శిక్షణ: డాక్టర్లు, నర్సులు, ఆశా కార్యకర్తలకు అధునాతన శిక్షణ అందించడం.

జనసామాన్యంలో అవగాహన: గర్భిణి సంరక్షణ, శిశు ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను ముమ్మరం చేయడం.

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా నిలుస్తున్నాయి. కేంద్రం విడుదల చేసిన ఎస్ఆర్ఎస్ నివేదిక ఈ పురోగతిని ధ్రువీకరిస్తూ, తెలంగాణ ఆరోగ్య రంగంలో సాధించిన స్థిరమైన అభివృద్ధిని హైలైట్ చేస్తోంది. ఈ విజయం రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్య శాఖ, స్థానిక సంస్థలు, ప్రజల సమిష్టి కృషి ఫలితమని చెప్పవచ్చు.

# మద్యం కిక్కులో కత్తిపోట్లు

జగిత్యాలజగిత్యాల లో మద్యం మత్తులో యువకులు హల్ చల్ చేసారు. లింగం చేరువు వద్ద యువకుల మధ్య ఘర్షణ చెలరేగింది. స్నేహితుడి జన్మదిన వేడుకలో మద్యం మత్తులో కత్తులతో దాడి జరుపుకున్నారు. ఘటనలో ముగ్గురు కత్తి పోట్లుకు గురయ్యారు. ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాత కక్షలతో కత్తులతో దాడికి పాల్పడినట్లు అనుమానం. బాధితుడు తనై మహేష్, రాకేష్, అజయ్ దాడి చేసినట్లు తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# రేషన్ బియ్యం అమ్ముకుంటే... కష్టాలే

అదిలాబాద్, మే 16,

ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా.. కొందరు లబ్ధిదారులు, డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. దొడ్డు బియ్యం పంపిణీలో మొదలైన ఈ అక్రమాలు.. సన్న బియ్యం పంపిణీలోనూ కొనసాగుతున్నాయి. లబ్ధిదారులు బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడిన లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేస్తున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి దీనిని సూర్యాపేట జిల్లాలో ఉగాది పర్వదినాన ప్రారంభించారు. దీని ద్వారా ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారు.దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇవ్వడంతో.. తమకు ఆర్థికంగా కూడా ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో కొందరు మాత్రం అక్రమాలకు పాల్పడుతూ బియ్యాన్ని అమ్మేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. అయినప్పటికీ.. అక్రమార్కుల తీరు మాత్రం మారలేదు. వారు ఇప్పటికీ అడ్డదారులు వెతుక్కుంటూ, తమ పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారుప్రభుత్వం ప్రతి నెల రేషన్ డీలర్లకు సకాలంలో బియ్యం సరఫరా చేస్తుంది. అయితే.. బియ్యం అవసరం లేని లబ్ధిదారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. బియ్యం వద్దనుకునే లబ్ధిదారులు డీలర్లతో ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. లబ్ధిదారులు దుకాణానికి వెళ్ళిన వెంటనే.. డీలర్ వారికి బియ్యం కావాలా, డబ్బులు కావాలా అని అడిగి, ఏదో ఒకటి గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తారు. కొందరు లబ్ధిదారులు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేసి డబ్బులు తీసుకుంటున్నారు.దొడ్డు బియ్యం తరహాలోనే సన్న బియ్యంలో కూడా అక్రమాలు కొనసాగుతున్నాయి. సన్న బియ్యం రుచిగా లేవని కొందరు, దొడ్డు బియ్యం తింటేనే కడుపు నిండుతుందని నమ్మే శ్రామికులు వాటిని దళారులకు కిలోకు రూ. 25-30 చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమాలలో డీలర్ల తప్పు ఎంత ఉందో, లబ్ధిదారుల ప్రమేయం కూడా అంతే స్థాయిలో ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటిలోని లోపాలు, పర్యవసానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తే ఇలాంటి అక్రమాలను నివారించవచ్చు.మంచిర్యాల జిల్లా, తాండూరు మండలంలోని అచ్చలాపూర్‌లో.. అధికారులు 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశారు. వీరు దళారులకు బియ్యం విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. రేషన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా పరిగణించబడుతోంది. అనేక సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుంది. అలాంటిది రద్దు అయితే.. లబ్ధిదారులు అనేక పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. కళ్యాణలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం..ఇతర ముఖ్యమైన పత్రాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కాబట్టి, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిఎస్ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు తమ కుటుంబ సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులు బియ్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఇక సిటీలో ట్రాఫిక్ కష్టాలు నిల్

హైదరాబాద్, మే 16,

హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు హెచ్ఎండీఏ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 20 వేల కోట్ల రూపాయల నిధులను సమీకరించేందుకు బాండ్లు, రుణాల మార్గాన్ని ఎంచుకుంది. కొత్త రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో నగర రూపురేఖలు మారనున్నాయి. రాబడి మార్గాలను అన్వేషిస్తూ, గత అమ్మకాల అనుభవంతో మరిన్ని నిధులు సేకరించేందుకు హెచ్ఎండీఏ సిద్ధమవుతోంది. ఈ ప్రయత్నాలు నగర భవిష్యత్తును ఎలా మారుస్తాయో చూడాలి. హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధుల వేట ప్రారంభించిన హెచ్ఎండీఏ రూ.20,000 కోట్లను బాండ్లు, రుణాల రూపంలో సేకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిధులను ప్రధానంగా ఎలివేటెడ్ కారిడార్లు, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణానికి వినియోగించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ఆర్ఆర్ఆర్ వరకు కొత్త రహదారుల ప్రాజెక్టులు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయి. ఈ లక్ష్య సాధన కోసం 'ట్రస్టు కాపిటల్' అనే మర్చంట్ బ్యాంకును సలహాదారుగా నియమించారు. హెచ్ఎండీఏ ప్రధాన ఆదాయ మూలాలుగా ప్లానింగ్ విభాగం నుంచి వచ్చే రెవెన్యూ, లేఅవుట్ల అమ్మకాలు, టోల్ చార్జీలు ఉన్నాయి. ప్లానింగ్ విభాగం నుంచి సుమారు రూ.1,500 కోట్లు వస్తుండగా.. ఇది త్వరలో రూ.2,000 కోట్లను అధిగమించే అవకాశముంది. ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో రూ.500 కోట్లు చూపించగలిగితే.. అదనంగా రూ.5,000 కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉంది.అంతేకాదు.. గతంలో కోకాపేట, బుద్వేల్, మోకిల్లా తదితర ప్రాంతాల్లో జరిగిన లేఅవుట్ల అమ్మకాల ద్వారా రూ.13,000 కోట్లకు పైగా ఆదాయం వచ్చిన అనుభవంతో, ఇప్పుడు మరోసారి ఆ స్థాయిలో రికార్డు ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఓఆర్ఆర్ టోల్ వసూళ్లతో పాటు సికింద్రాబాద్-శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ-ఆమన్‌గల్ రోడ్డుపై టోల్ వసూలు చేయాలని ప్రణాళిక వేస్తోంది. ఈ ఆదాయాల ఆధారంగా భవిష్యత్ బాండ్లు విడుదల చేయాలని హెచ్ఎండీఏ భావిస్తోంది.

ఓఆర్ఆర్ చుట్టూ ఎంఎంటీఎస్ ట్రైన్లుతెలంగాణలో రహదారుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. కొత్త రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న రహదారులను కూడా విస్తరిస్తున్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఖీఖీఖీ) ప్రాజెక్టు తెలంగాణకు ఒక గేమ్-ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరంలో ఈ రీజినల్ రింగ్ రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మిస్తున్నారు. మొత్తం 5 ప్యాకేజీలలో దాదాపు 7 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఉత్తర భాగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది.

# పాత వాహనాలకు చెక్...

హైదరాబాద్, మే 16,

జీవితాంతం కష్టపడి డబ్బులు కూడా పెట్టుకుని.. లక్షలు పెట్టి వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ వాహనాల్లో కొన్ని దొంగల పాలవుతున్నాయి. ఒకసారి ఏదైనా వాహనం దొంగిలించబడిందంటే తిరిగి దక్కించుకోవడం కష్టతరంగా మారింది. చాలామంది చోరులు వాహనాలను కొనుగోలు చేసిన తర్వాత వెంటనే నెంబర్ ప్లేట్లను మార్చేసి.. ముఖ్యమైన పార్టులను కూడా తీసేస్తున్నారు. అలా చేసి ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో కొందరు సుప్రీంకోర్టులో పిటీషన్ వేయగా కొన్ని ఆదేశాలను జారీ చేసింది. ఆ ఆదేశాలను ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోవుంది. 2025 సెప్టెంబర్ నుంచి ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ఉండాలని నిర్ణయించింది. అయితే ఈ నెంబర్ ప్లేట్ను ఇంటికే తెచ్చుకునే అవకాశం ఉందా? అంటే కచ్చితంగా ఉంది. ఇందుకోసం ఆన్లైన్లో అప్లై చేయాల్సి ఉంటుంది. అది ఎలాగంటే?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2019 కంటే ముందు వాహనాలు కొనుగోలు చేసుకున్న వారు ను తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సెప్టెంబర్ 30 2025 గడువుగా నిర్ణయించింది. ఈ లోగా వాహనాలు ఉన్నవారు సెక్యూరిటీ ప్లేట్లు తప్పనిసరిగా మార్చుకోవాలని పేర్కొంది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ వల్ల దొంగతనాలను అరికట్టవచ్చని, అలాగే రహదారి భద్రత ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపింది. అయితే సాధారణంగా హాయ్ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ను మార్చుకోవాలంటే రేడియం సెంటర్ లోకి వెళ్లి చేంజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా మార్చుకుంటే కనీసం రూ. 320 నుంచి రూ. 400 వరకు చార్జ్ అవుతుంది. అయితే కొందరు వీటిని నాణ్యమైనవిగా ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేరుగా రిజిస్ట్రేషన్ శాఖ నుంచే ఐ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఇంటికి తీసుకువచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్లో అప్లై చేసుకోవడం ద్వారా పై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఇంటికే వస్తుంది. అదెలా చేయాలంటే?ముందుగా గూగుల్ లోకి వెళ్లి లోకి వెళ్ళాలి. ఈ వెబ్సైట్ ఓపెన్ చేయగానే హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయగానే దానికి సంబంధించిన పేజీ ఓపెన్ అవుతుంది. ఇందులో వాహనదారుల సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో కారు, ద్విచక్ర వాహనం, ఆటో, లారీ ఇలా ఏ వాహనమైన ఇందులో ఐ సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కోసం బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత డెలివరీ అడ్రస్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చెల్లించిన తర్వాత ఇంటి అడ్రస్ కు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ వస్తుంది.2019 సెప్టెంబర్ 30 తర్వాత ఈ నెంబర్ ప్లేట్ వాహనాలకు లేకపోతే పోలీసులు జరిమానా వేసి అవకాశముంది. ఈ జరిమానా భారీగా ఉండనుంది. అందువల్ల తెలంగాణలోని వాహనాలు ఉన్నవారు ఐ సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు తప్పనిసరిగా మార్చుకోవాల్సి ఉంటుంది.



# బస్సు, లారీ ఢీ..ముగ్గురికి గాయాలు

ఖమ్మంఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సింగరేణి ఓసీ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను లారీ ఢీ కొట్టింది. ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్ర గాయాలతో క్యాబిన్ లో ఇరుక్కున్నాడు. బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది లో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పెను ప్రమాదం తృటిలో తప్పింది. క్షతగాత్రులను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# వివాదాల్లో వేములవాడ రాజన్న ఆలయం

కరీంనగర్, మే 16,

కోరిన కోర్కెలు తీర్చే కోడె మొక్కుల రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. ఆలయ విస్తరణపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కాస్త వేములవాడ బంద్ కు దారి తీసింది. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే అభ్యంతరం

ఎందుకంటు అధికార పార్టీ విపక్షాలను ప్రశ్నిస్తుంటే..అసలు సర్కార్ నిర్ణయమే తప్పంటున్నారు అఖిల పక్ష నేతలు. ఇంతకీ వేములవాడ రాజన్న ఆలయంపై నెలకొన్న వివాదం ఏంటి? అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్తుంది? ప్రతిపక్షాలు చేస్తున్నా డిమాండ్ ఏంటి?భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వచ్చే నెల జూన్ 15 నుంచి విస్తరణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. గతేడాది నవంబర్ 20న సీఎం రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 47 కోట్ల రూపాయల నిధులను కూడా మంజూరు చేశారు. వేములవాడ ఆలయ విస్తరణ కోసం 2025-2026 బడ్జెట్ లో దాదాపు 100 కోట్లను కేటాయించారు.శృంగేరి పీఠాధిపతుల పర్యవేక్షణలో ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయ విస్తరణ పనులు చేపడితే..భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలగకుండా వేములవాడ ఆలయానికి దగ్గర్లో ఉన్న భీమేశ్వరాలయంలో దర్శనాలను కొనసాగించాలని నిర్ణయించడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గుడిని మూసేసి విస్తరణ చేపడుతామంటే కుదరదని అఖిల పక్ష నేతలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది.వేములవాడ రాజన్నను నిత్యం వేలాది మంది భక్తులు దర్శిచుకుంటారు. ఇక ప్రత్యేక రోజుల్లో అయితే లక్షలాది మంది భక్తులు బారులు తీరుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాలయ ప్రధాన గర్భాలయం, మండప భాగాన్ని మెరుగు పరిచి, పురాతన నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా చుట్టూ కొత్త మండపాన్ని నిర్మిస్తారు. పాత నిర్మాణాన్ని అనుసరిస్తూ..కొత్త నిర్మాణంతో ఆలయాన్ని విస్తరిస్తారు.ఆలయంతో పాటు ధర్మగుండం, గుడి చెరువు ఇలా మొత్తం 35 ఎకరాల పరిధిలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇప్పుడున్న ప్రాకారాలను విస్తరించడంతో పాటు స్వామి వారి కోనేరు, కళ్యాణకట్ట, కోడె మొక్కులు చెల్లించే దారి, అన్నదాన సత్రం, వసతి గృహాలు ఇలా అన్నీ ఒకే కాంప్లెక్స్ లో ఉండేలా ప్రణాళికలు సిద్దం చేశారు. అయితే అన్ని ఒకేసారి కాకుండా దశల వారీగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.ఆలయ విస్తరణ పనులు దాదాపు ఏడాది పాటు కొనసాగే అవకాశం ఉండడంతో జూన్ నెలలో భీమేశ్వరాలయంలో అభిషేకాలు, అన్నపూజాలు, కోడె మొక్కులు జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పునర్నిర్మాణం పేరిట ఆలయాన్ని మూసి వేయోద్దంటు డిమాండ్ చేస్తున్నారు రాజన్న ఆలయ రక్షణ సమితి నాయకులు. రాజన్న ప్రధాన ఆలయంలోనే భక్తులకు అనుమతించి విస్తరణ పనులు చేపట్టాలని విపక్షాలు కోరుతున్నాయి. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్యమత ప్రార్ధనా మందిరాలు లేకుండా చూడాలంటున్నారు బిజెపి నేతలు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బంద్ కు పిలుపునివ్వడంతో ఆలయ విస్తరణ పనులపై విమర్శలు పెరుగుతున్నాయి. అసలు ఆలయాభివృద్దికి ఎన్ని కోట్లు నిధులు మంజురయ్యాయో, ఏ రకమైన డిజైన్లు ఖరారు చేశారో వెల్లడించకుండా జూన్ 15 నుంచి ఆలయాన్ని మూసి వేస్తామనడంపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఆలయ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదంటున్న బీఆర్ఎస్?భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు.ప్రభుత్వం చిత్తశుద్దితో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విస్తరణ పనులు జరిగే సమయంలో స్వామి వారికి నిత్యం జరిగే పూజాకైంకర్యాలన్నీ యధావిధిగానే కొనసాగుతాయాని, ఆలయ మూసివేత ఉండదని స్పష్టం చేస్తున్నారు. రాజన్న ఆలయంలో చేసే పూజలను భీమేశ్వరాలయంలో ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కాశీ, అయోధ్యలో దర్శనాలకు ఇబ్బంది లేకుండా చూసినట్లుగానే వేములవాడ విస్తరణ పనులు జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య గుడి అభివృద్ధిపై తలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండడంతో..రాజన్న ఆలయం చుట్టూ రాజకీయం కొనసాగినట్లవుతోంది.అతిపెద్ద దేవస్థానంగా గుర్తింపు పొందిన వేములవాడ రాజన్న ఆలయంలో 1979లో జరిగిన పనులే తప్ప మళ్లీ ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. రాజన్న ఆలయానికి భక్తుల సంఖ్య పెరగడం, ఆలయం ఇరుకుగా ఉండడంతో కొన్నేళ్లుగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జూన్ 18న సీఎం హోదాలో వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేసీఆర్..ప్రతీ బడ్జెట్?లో 100 కోట్ల చొప్పున మొత్తం 400 కోట్లతో వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు.ఆ తర్వాత వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ-వీటీడీఏని ఏర్పాటు చేశారు. కానీ ఆలయంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించింది. అయితే విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఆలయ విస్తరణ పనులు ఎలా కొనసాగుతాయో అన్న ఉత్కంఠ నెలకొంది. మరి భగవంతునికి..భక్తునికి ఇబ్బంది లేకుండా దర్శనాలు ఎలా జరుగుతాయో అనేది చూడాలి.


# కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే16: కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈఓ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ.మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజిలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీ కి తీసుకువెళ్ళడానికి ఆర్డీఓ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే16: యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై శుక్రవారంజిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.

2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.

గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.

ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆకాల వర్షాల కారణంగా ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్ లను రైతులకు ఇచ్చేందుకు సిద్ధంగ ఉంచు కోవాలని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఏరోజు కారోజు రిజాయిండర్ లను పంపించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టం కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతుల సంఖ్య, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనలు జారీచేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, డిపిఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా, వైద్యానికి ఎల్ ఒసి రూ 2.50 లక్షల ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే26: ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల సీతాయిపల్లి గ్రామానికి చెందిన రావుల రోషిని కి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు.

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రావుల రోషిని కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల ఎల్ఓసి అందించారు. రావుల రోషిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

### -హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు

### -ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మే 16:

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.

2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.

గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.

ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట మండల కేంద్రంలోని కొత్త బిసి కాలని లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కామారెడ్డి ఎమ్మెల్యే



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే16: రాజంపేట మండల కేంద్రంలోని కొత్త బిసి కాలని లో బీజేపీ శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేపట్టిన నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 5 లక్షల అంచనా విలువ గల సిసి రోడ్డు పనులు ప్రారంభించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లను సందర్శించిన డీఆర్ఎం

అంతర్గాం, మే 16): రామగుండం రైల్వేస్టేష న్‌ను గురువారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భరతేష్‌కుమార్ సందర్శించారు. డీఆర్ఎం రైల్వేస్టేషన్ పరిధిలో విద్యుత్ ఉపకేంద్రంతోపాటు వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణి కులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు రైల్వే సంస్థ నిరంతర కృషి చేస్తుందని పేర్కొన్నారు. కుందనపల్లి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డీఆర్‌యూసీసీ మెంబర్ జీన్స్ అనూమస శ్రీనివాస్ డీఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. రైల్వే కాంట్రాక్టు కార్మి కులకు జీవో ప్రకారం వేతనాలు అందజేయాలని సీఐటీయూ నాయకులు ఎం.రామాచారి



వినతిపత్రం అందజేశారు. అధికారులు సురేష్‌రెడ్డి, బాలాజీ, కిరణ్, కార్తీక్, మునిరాం మీనా, పాపారావు, పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్, పెద్దపల్లి రైల్వే జంక్ష న్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ సందర్శించారు. పెద్దపల్లిలో సూపర్ ఫాస్ట్ రైళ్ళు నిలుపాలని ఉత్తర తెలంగాణ రైల్వే ఫోరం ఉపాధ్యక్షుడు అజయ్వీర కాంతి సింగ్, ఎగ్జిక్యూటివ్ సభ్యు డు దేవిసింగ్ ఠాకూర్‌లు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ సూపర్ ఫాస్ట్, స్వర్ణ జయంతి, భగత్ కోటి రైళ్ళను నిలుపుతామని మేనేజర్ హామీ ఇచ్చారన్నారు. వీటితోపాటు ప్రస్తుతం బల్లార్షా నుంచి కాజీపేట ఎక్స్‌ప్రెస్ రైలును చర్లపల్లి వరకు పొడిగించాలని కోరారు. తిరుపతి నుంచి కరీంనగర్ బై వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నిజామాబాదు వరకు పొడిగించాలని, అలాగే పెద్దపల్లి బైపాస్ వద్ద నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

పెద్దపల్లిటౌన్, మే 16): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య ఆరోగ్య సిబ్బందిని సూచించారు. గురువారం జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హోమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెం టల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌం టర్, 2డి ఎకోరూం, వివిధ ఓపి రూమ్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు జర గాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ పెంచాలని సూచిం చారు. ఆసుపత్రిలో రోగుల వీలుగా రెండు మూడు ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ఎంవో డాక్టర్ విజయ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 బ్లాస్టింగ్‌లతో దద్దరిల్లిన నాగేపల్లి సీ-బ్లాక్

రామగిరి, మే 16: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 డైవర్ట్ కెనాల్‌లో గురువారం చేపట్టిన బ్లాస్టింగ్‌తో నాగే పల్లి సీ-బ్లాక్ ఒక్కసారిగా దద్దరిల్లింది. ప్రాజెక్టు ఓబి కుప్పలకు ఆను కొని ఉన్న నాగేపల్లి సీ-బ్లాక్‌లో సింగరేణి చేపట్టిన భారీ పేలుళ్ళతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పేలుళ్ళకు పెద్ద, పెద్ద బండరాళ్లు సి-బ్లాక్‌లో ఉన్న పలు గృహాలపై పడ్డాయి. వేగంగా వచ్చిన రాళ్లు ఇంటి పై కప్పు రేకులు పగిలి ఇంట్లో పడ్డాయి. రాళ్ళ ధాటికి పలువురు స్వల్పంగా గాయపడ్డారు. తొలుత భూకంపంగా భావించిన గ్రామస్థులు పరుగులు పెట్టారు. ఇంట్లో ఉండే గృహోపకరణలు సైతం రాళ్ళ ధాటికి పగిలిపోయాయి. నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేపట్టారని గ్రామ స్థులు పెద్దపల్లి- మంథని ప్రధాన రహదారి పై సుమారు గంటపాటు రాస్తారోకో చేపట్టారు.

సింగరేణికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, రామగుండం ఏసీపీ మడత రమేశ్, మంథని సీఐ రాజు, ఎస్ఐ చంద్ర కుమార్‌లు ఘటన స్థలానికి చేరుకొని బ్లాస్టింగ్‌లతో దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశ మయ్యారు. సింగరేణి యాజమాన్యం తరుపున అధికారుల బృందం ఏర్పాటు చేసి నష్టపోయిన బాధితులకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయిస్తామని జీఎం సుధాకర్‌రావు హామీనిచ్చారు. గాయపడిన వ్యక్తులకు స్థానికంగా వైద్య పరీ క్షలు చేయించారు. గృహోపకరణలను సైతం కల్పిస్తామని హామీ నిచ్చారు. దీంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## భూభారతి పథకం ద్వారా శాశ్వత పరిష్కార మార్గాలు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, మే 16(భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు . ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు .క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు .భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలు బ్రహ్మోస్ ముందు సరిపోవు : యూఎస్ యుద్ధరంగ నిపుణుడు

న్యూఢిల్లీ, ప్రత్యేక ప్రతినిధి, మే 16: ఆపరేషన్ సిందూర్‌తో భారత్ పూర్తిగా పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిందని, యూఎస్ యుద్ధరంగ నిపుణుడు కల్నల్(రిటైర్డ్) జాన్ స్పెన్సర్ అన్నారు. భారత్ లోని జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారతదేశం చేపట్టిన దాడి రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. పాకిస్తాన్‌లోని ఏ ప్రదేశాన్ని అయినా ఎప్పుడైనా, ఎక్కడైనా ఢీ కొనగలమనే సందేశాన్ని ఈ ప్రపంచానికి భారత్ ఇచ్చినట్లైందని.. వివరించారు. పాకిస్తాన్ ఉపయోగించిన చైనీస్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ భారతదేశ బ్రహ్మోస్ క్షిపణులను తట్టుకోలేదని ఆయన చెప్పారు.



పాకిస్తాన్ వ్యాప్తంగా దాడి చేయడంతో పాటు పాకిస్తాన్ డ్రోన్ దాడులు, హై స్పీడ్ క్షిపణులను.. భారత్ విజయవంతంగా ఎదుర్కొందని, తనను తాను రక్షించుకుందని స్పెన్సర్ తెలిపారు. మోడరన్ వార్ ఇన్స్టిట్యూట్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ అధిపతిగా పనిచేస్తున్న స్పెన్సర్, పాకిస్తాన్ ఉపయోగించిన చైనీస్ వైమానిక రక్షణ వ్యవస్థను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించిందని.. ఇది భారత అధునాతన సైనిక సామర్థ్యాలకు నిదర్శనమని అన్నారు.

గత వారం పాకిస్తాన్ భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడగా.. భారత్ వీటిని సమర్థవంతంగా ఎదుర్కొందని.. ఆ తర్వాత శనివారం తెల్లవారుజామున భారత్ బ్రహ్మోస్ క్షిపణులతో పాక్ వైమానిక స్థావరాలపై దాడులు చేసిందని స్పెన్సర్ వివరించారు. 11 స్థావరాలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ సైన్యాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని.. ఈ ఘర్షణల సమయంలో భారత సమాచార వ్యాప్తి వ్యూహాన్ని ప్రశంసిస్తూనే, రాబోయే సంవత్సరాల్లో సైనిక వ్యూహకర్తలు, విద్యార్థులు ఈ ఆపరేషన్‌ని అధ్యయనం చేస్తారని ఆయన అన్నారు.

ఉగ్రవాదంపై పాకిస్తాన్ ను ప్రపంచం ఎండగట్టే సమయం ఆసన్నమైందని పశ్చిమ దేశాలు రెండు నాలుకల విధానాన్ని ఆపాలని కోరారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని స్పెన్సర్ గట్టిగా సమర్థించారు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే విధానంపై.. పునరాలోచించుకునేలా చేయడంలో ఈ నిర్ణయం సహాయపడుతుందని అన్నారు.

## హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం: ఎస్.పి.కె.ఎం. ఐ.ఐ.హెచ్.టి., ఓఎస్డీ ఎస్.గిరిధర్ రావు

కడప - మే, 16(భారత శక్తి) : ఎస్.పి.కె.ఎం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 2025-2026 విద్యా సంవత్సరానికి హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ టెక్నాలజీలో 1వ సంవత్సరం (3) సంవత్సరాల డిప్లొమా కోర్సు మరియు డైరెక్ట్ 2వ సంవత్సరం (లాటరల్ ఎంట్రీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరడం జరుగుతోందని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి ఓ.ఎస్. డి., ఎస్.గిరిధర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన వెంకటగిరిలో గల %బ్రాఖవీ% ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్నాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని అన్నారు.

అర్హతలు:

విద్యార్హతలు : 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను.

వయస్సు : జూలై నెల 1వ తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరములు మధ్య ఉండవలెను. షె.కు/షె.తె. వారికి 25 సంవత్సరముల వరకు.

లేటరల్ ఎంట్రీ : మూడు సంవత్సరాల డి. హెచ్. టి. టి కోర్సు నందు, ఇంటర్మీడియట్ %వీూజ%, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్టైల్స్), %×ు×% (2 సంవత్సరములు) కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా %ణుు% రెండవ సంవత్సరము నందు ప్రవేశముల కొరకై దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

-దరఖాస్తులు మరియు ప్రవేశాలు - ప్రతి సంవత్సరం మే/జూన్ మాసములలో ఇతర వివరాలు మరియు దరఖాస్తు పొందుటకు www.iihtvgr.com వెబ్సైట్ చూడగలరు.

ఉచిత శిక్షణ : అప్పరెల్ & గార్మెంట్ మేకింగ్ టెక్నాలజి

ఆఖరు తేదీ:- 01-06-2025.

ఇతర వివరాల కోసం ఫోన్ నెం. 08625-295003, సెల్ నెం. 9399936872, 9866169908, 9010243054 సంప్రదించగలరని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా అగ్నిమాపక అధికారి

కడప, మే 16(భారత శక్తి): నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ వారి సూచనలతో, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వారి ఆదేశాల మేరకు సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2026 సంవత్సరానికి సంబంధించిన ఈ పురస్కారం కోసం ఆన్‌లైన్‌లో https://awards.gov.in అనే పోర్టల్ ద్వారా 30.09.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విపత్తు నిర్వహణ రంగంలో అద్భుతమైన సేవలందించిన వారికి, ఇన్స్టిట్యూషన్స్ కు "సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కారం"ను అందజేస్తోందని తెలిపారు.

పూర్తి వివరాలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ https://awards.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

అభ్యర్థులు, ఇన్స్టిట్యూషన్స్ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ సేవలకు గుర్తింపును పొందేందుకు నిర్ణీత సమయంలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా : సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే16: దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రిత్యా మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిందని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.



భారతదేశంలో ఈ దేశ కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కోర్టులను వ్యతిరేకిస్తూ జాతీయస్థాయి ట్రేడ్ యూనియన్ సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి వేల సంఖ్యలో దేశ ప్రజలు ఎక్కడకక్కడ పాల్గొని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. కాని భారతదేశంలో నెలకొన్నటువంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈనెల అంటే మే 24 జరగాల్సిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 నాడు ఈ సమ్మెను జరపాలని నిర్ణయించడం జరిగింది.

కాబట్టి ఈ జిల్లాలో కార్మికులు రైతులు కర్షకులు ఈ విషయాన్ని గమనించి జూలై 9న జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో తమరు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సవ




# సిప్.. పెట్టుబడి వ్యూహం మారొద్దు

స్టాక్ మార్కెట్లో క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయడం ఎప్పుడూ మంచిదే. నాలుగేళ్ల కాలంలో ఈ పెట్టుబడులు మంచి రాబడులనే అందించాయి. అమెరికా ఆంక్షలు, యుద్ధ భయాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కొంత కాలంగా మార్కెట్లో కాస్త హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో దీర్ఘకాలిక లక్ష్యంతో ఉన్న సిప్ మదుపరులు తమ పెట్టుబడులను తగ్గించుకోవడం, ఉపసంహరించుకోవడంలాంటివి చేస్తున్నారని ఇటీవలి గణాంకాలు చెబుతున్నాయి. ఏప్రిల్‌లో ఈక్విటీ ఫండ్లలోకి వచ్చిన పెట్టుబడి మొత్తమూ తగ్గింది. మార్కెట్ తగ్గినప్పుడు సిప్‌ను ఆపేయడం.. పెరిగినప్పుడు దాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారని దీన్ని బట్టి స్పష్టం అవుతోంది. నిజానికి ఇది సరైన వ్యూహం కాదు. మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా మనం అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా నిర్ణీత మొత్తం సిప్‌లోకి వెళ్తూనే ఉండాలి.

12 శాతం వరకూ..

మార్కెట్ వృద్ధి కొనసాగుతున్న దశలో ప్రతి మదుపరీ తన పెట్టుబడులకు దాదాపు 18 శాతం వరకూ రాబడి రావాలని కోరుకుంటారు. కానీ, మార్కెట్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. 18 శాతం మించి రాబడి వచ్చిన సందర్భాలు ఉన్నట్లే.. 8 శాతం రాబడీ రాని పరిస్థితులు కనిపిస్తుంటాయి. 10 శాతానికి మించి రాబడి రావాలని కోరుకున్నప్పుడు తప్పనిసరిగా దీర్ఘకాలం వేచి చూడాలి. ఒక సర్వేలో తేలిన విషయం ఏమిటంటే.. ఐదేళ్లకు మించి పెట్టుబడులు ఉన్నప్పుడు 62 శాతం వరకూ రెండంకెల వృద్ధి కనిపించింది. అదే 10 ఏళ్ల వ్యవధికి పెట్టిన వారికి 77-80 శాతం వరకూ 10-12 శాతానికి మించి రాబడి అందింది. సాధారణంగా

దీర్ఘకాలం సిప్ పెట్టుబడులకు వార్షిక సగటు రాబడి 12-13 శాతం వరకూ ఉండే అవకాశాలు అధికం.

నష్టాలు వస్తున్నా..

మ్యూచువల్ ఫండ్ల గురించి చెప్పేటప్పుడు నిపుణుల సూచన ఎప్పుడూ ఒకటే.. ఎంత దీర్ఘకాలం కొనసాగిస్తే అంత మంచి ఫలితాలు వస్తాయి. అంతేకాకుండా మదుపు కొనసాగిస్తున్నన్ని రోజులూ కాస్త ఓపికగా ఉండాలి. నష్టాలు వస్తున్నా సరే. దీనికి ఒక కారణం ఉంది. పదేళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించినప్పుడు ప్రతికూల రాబడులు వచ్చిన సందర్భాలు 0.3-0.5 శాతం మాత్రమే. నాలుగేళ్లకు మించి పెట్టుబడిని కొనసాగించినప్పుడు 80-90 శాతం వరకూ సానుకూల రాబడులు వచ్చే వీలుంటుంది. సుదీర్ఘకాలం అంటే 12-15 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగినప్పుడు నష్టం వచ్చే అవకాశాలు అత్యల్పమే.

తగ్గినా.. పెరిగినా..

మార్కెట్ పెరుగుతున్నప్పుడే మదుపు చేస్తామంటే కుదరదు. అన్ని దశల్లోనూ మార్కెట్లో కొనసాగుతున్నామా లేదా అనేదే ముఖ్యం. ట్రంప్ ఆంక్షలు, ఇండోపాక్ ఉద్రిక్తతలు మార్కెట్‌ను పడేశాయి. కానీ, తిరిగి తన బలాన్ని నిరూపించుకుంది. పెట్టుబడులు పెట్టేవారు గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే.. 1-2 ఏళ్ల పాటే ఈక్విటీ ఫండ్లలో మదుపు చేస్తామనుకునే వారికే మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ఇబ్బందులు వస్తుంటాయి. నాలుగేళ్ల లోపు మదుపు చేయాలనుకున్నప్పుడు ఈక్విటీ ఫండ్ల జోలికి వెళ్లొద్దు. దీనికి బదులుగా డెట్ ఫండ్లను ఎంచుకోవడం మేలు. కొవిడ్ రాగానే మార్కెట్ పతనం అయ్యింది. కానీ, ఈ 5 ఏళ్ల కాలంలో ఎంతో పెరిగింది. దీన్ని బట్టి, అర్థం అయ్యే విషయం ఏమిటంటే.. మార్కెట్ అనిశ్చితి గురించి భయపడకూడదు. అది పెట్టుబడి పెట్టేందుకు మంచి అవకాశంగా గుర్తించాలి. పెరిగినా.. తగ్గినా.. మార్కెట్లో మదుపు కొనసాగించడమే సరైన వ్యూహం.

అవగాహనతో..

చిన్న మదుపరులు మ్యూచువల్ ఫండ్లను ఎంచుకునేటప్పుడు వారి లక్ష్యాలకు సరిపోయే విధంగా ఫండ్లను ఎంచుకోవాలి. మన అవసరం ఏమిటి? దానికి తగ్గ ఫండ్ ఏది? అని తెలుసుకోవడం అంత సులభం కాకపోవచ్చు. కాబట్టి, ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకొని, అందుకు అనుగుణంగా ఫండ్లను ఎంచుకోవాలి. పెట్టుబడులు ప్రారంభించిన కొత్తలో అంత అవగాహన ఉండదు. కానీ, కాలక్రమేణా మీ ఫండ్ల పనితీరు గురించి, మార్కెట్ పరిస్థితులపై ఒక అంచనా వస్తుంది. ఒకసారి మదుపు ప్రారంభించిన తర్వాత ఆయా ఫండ్లను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ఉండాలి. అప్పుడే మంచి పోర్ట్‌ఫోలియో తయారవుతుంది. గుర్తుంచుకోండి.. సిప్ ప్రారంభించేందుకు రూ.1,000 చాలు. అందుకు మంచి ముహూర్తం మీరు అనుకున్న రోజే.

# ఐఫోన్ తయారీ ఏమవుతుంది?



దోహా: భారత్‌లో ఐఫోన్ల తయారీ విస్తరణ ప్రక్రియను ఇక నిలిపివేయాలని అమెరికా దిగ్గజ సంస్థ యాపిల్ ఇంక్ అధిపతి టిమ్‌కుక్‌ను, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. 'టిమ్‌కుక్‌తో నిన్న మాట్లాడా. భారత్‌లో యాపిల్ భారీగా తయారీ కార్యక్రమాలు చేపడుతోంది. నాకు అది ఇష్టం లేదని చెప్పా' అని ఖతార్ పర్యటనలో ఉన్న ట్రంప్ తెలిపారు. తమ చర్చల ఫలితంగా అమెరికాలో ఉత్పత్తిని యాపిల్ పెంచనుందని ట్రంప్ వెల్లడించారు. ప్రపంచదేశాల ఉత్పత్తులపై ట్రంప్ టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో, అమెరికాలో ఉత్పత్తి పెంచేందుకు 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని యాపిల్ ప్రకటించడాన్ని ట్రంప్ గుర్తు చేశారు. 'ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ టారిఫ్‌లున్న దేశం భారత్. అమెరికా ఉత్పత్తులను అక్కడ విక్రయించడం కష్టం' అని అన్నారు. వచ్చే ఏడాది చివరికల్లా అమెరికాలో విక్రయమయ్యే మెజారిటీ ఐఫోన్లను భారత్‌లోనే తయారు చేస్తామని ఇటీవల టిమ్‌కుక్ ప్రకటించిన నేపథ్యంలో, ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికీ ఐఫోన్లలో అత్యధికం చైనాలోనే తయారవుతుండటం గమనార్హం.

అమెరికాలో ఉత్పత్తే లేదు

అంతర్జాతీయ అనిశ్చితుల మధ్య, తయారీ కోసం చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని యాపిల్ భావిస్తోంది. ఇందుకోసమే భారత్‌లో తయారీపై యాపిల్ కొద్దికాలంగా దృష్టి సారించింది. అమెరికాలో వ్యయాలు అధికం కనుకే తమ ఐఫోన్లను అక్కడ తయారు చేయడం లేదు. గతంలో చైనాలోనే తయారు చేయించేది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాక, భారత్‌లో తయారీపై దృష్టి సారించింది. 2025 మార్చితో ముగిసిన 12 నెలల కాలంలో, యాపిల్ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో అసెంబ్లింగ్ చేయించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఉత్పత్తి 60 శాతానికి పైగా పెరిగింది. ఐఫోన్ ప్రపంచ ఉత్పత్తిలో 15 శాతం భారత్ నుంచే వస్తోంది. ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్, పెగాట్రాన్ ఇండియా సంస్థలు భారత్‌లో ఐఫోన్ల తయారీలో నిమగ్నమై ఉన్నాయి. ఫాక్స్‌కాన్ తెలంగాణలో యాపిల్ ఎయిర్‌పాడ్స్ ఉత్పత్తి చేయడమూ మొదలుపెట్టింది. 2025లో రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లు భారత్ నుంచి ఎగుమతి అయ్యాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏప్రిల్‌లో ప్రకటించారు.

భారత్‌లో యాపిల్ ప్రణాళికలు యథాతథం

ట్రంప్ వ్యాఖ్యల అనంతరం భారత ప్రభుత్వ అధికారులు యాపిల్ ఎగ్జిక్యూటివ్‌లతో మాట్లాడారు. భారత్‌లో యాపిల్ పెట్టుబడుల ప్రణాళికలు యథాతథంగా ఉంటాయని, తమ ఉత్పత్తులకు ప్రధాన తయారీ కేంద్రంగా భారతే ఉంటుందని వారు చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

టారిఫ్‌లను ఎత్తివేస్తామని భారత్ చెప్పింది: ట్రంప్

ఇంకా నిర్ణయం తీసుకోలేదు: భారత్

అమెరికా వస్తువులపై భారత్ తన టారిఫ్‌లన్నింటినీ ఉపసంహరించుకుంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దోహాలో పేర్కొన్నారు. 'అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించకుండా ఉండడానికి భారత్ ముందుకొచ్చింద'ని అన్నారు. అయితే 'ఇరుదేశాల మధ్య జరుగుతున్న చర్చలు సంక్లిష్టమైనవి. ఇప్పటి దాకా ఏ నిర్ణయం తీసుకోలేద'ని దిల్లీలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఇరుదేశాలకు ప్రయోజనం కలిగించేలా ఒప్పందం ఉండాలని తాము కోరుకుంటున్నట్లు వివరించారు.


ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచుకునేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం, అమెరికాకు సున్నా టారిఫ్‌ను ఆఫర్ చేసిందని వార్తా సంస్థలు ప్రకటించాయి.



# భారత్ దెబ్బకు కుదేలైన సెలెబీ షేర్: 10శాతానికి పైగా పతనం

తుర్కియేకు చెందిన సెలెబీకి భారత్ కొట్టిన దెబ్బ కాస్త గట్టిగానే తాకినట్లుంది. మే 16న ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేరు ధర ఏకంగా 10శాతం పతనమైంది. గత నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ 30శాతం ఆవిరైంది. సెలెబీ సబ్సిడరీ కంపెనీ ద్వారా భారతీయ విమానాశ్రయాలలో సరకుల రవాణాతోపాటు బహుళ సేవలను ఇన్నాళ్లూ అందించింది. కానీ, ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే ప్రభుత్వం పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతో పాటు తమ సైనికులను అక్కడకు పంపింది. దీంతో ఆగ్రహించిన భారత ప్రభుత్వం సెలెబీకి ఉన్న సెక్యూరిటీ క్లియరెన్స్‌లను రద్దు చేసింది.

మరోవైపు అదానీ ఎయిర్ పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీంతో ముంబయి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుల నుంచి అది బయటకు వెళ్లినట్లైంది. ఈ విషయాన్ని రెండు ఎయిర్ పోర్టులకు చెందిన ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీ ఎయిర్ పోర్ట్స్ హోల్డింగ్‌కు ముంబయి, అహ్మదాబాద్, మంగళూరు, గువహాటి, జైపూర్, లఖ్‌నవూ, తిరువనంతపురం విమానాశ్రయాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వ నిర్ణయం తర్వాత దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ కూడా తన ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. ఆ స్థానంలో ఏఐఎస్ఏటీఎస్, బర్డ్‌గ్రూప్‌తో కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.




# ఆదాయపు పన్ను రిటర్నులకు సిద్ధమా?

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే తరుణం ఆసన్నమయ్యింది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఐటీఆర్‌లనూ విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఆర్జించిన ఆదాయాన్ని నివేదిస్తూ ప్రస్తుత మదింపు సంవత్సరంలో (2025-26)లో రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎవరు ఎలాంటి ఫారాల్లో రిటర్నులు దాఖలు చేయాలన్న సంగతిని పరిశీలిద్దాం.

ఆదాయాన్ని ఆర్జించే విధానాన్ని బట్టి, ఎవరు ఏ ఫారంలో రిటర్నులు దాఖలు చేయాలనేది ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది. వివరాలను చూస్తే..

వేతనం, ఒక ఇంటి ద్వారా ఆదాయం, ఇతర మూలాల నుంచి ఆదాయం (బ్యాంకు వడ్డీ, డివిడెండ్) ఉన్న వ్యక్తులకు. మొత్తం ఆదాయం రూ.50లక్షల వరకూ ఉండాలి.

దీర్ఘకాలిక మూలధన లాభాలు (సెక్షన్ 112ఏ కింద) రూ.1.25 లక్షల వరకూ ఉన్నప్పుడు. నష్టాలను ముందు సంవత్సరాలకు సర్దుబాటు చేయాలని అనుకోకపోతే ఈ ఫారాన్ని వాడొచ్చు.

వ్యాపార ఆదాయం, విదేశీ ఆస్తులు, ఒకటి కంటే ఎక్కువ ఇంటి ఆస్తులు ఉన్న వారికి ఈ ఫారం వర్తించదు.

ఐటీఆర్-2

రూ.50లక్షలకు మించి ఆదాయం ఉన్న వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు(హెచ్‌యూఎఫ్), ఒకటికి మించి ఇంటి ఆదాయం ఉన్న వారు. మూలధన లాభాలు /నష్టాలు, విదేశీ ఆదాయం/ఆస్తులు ఉన్న వారు దీన్ని ఉపయోగించవచ్చు. నీ వ్యాపారం, వృత్తి ద్వారా ఆదాయం ఆర్జించిన వారికి ఇది సరిపోదు.

ఐటీఆర్ -3

వ్యాపారం లేదా వృత్తిపరమైన ఆదాయం ఉన్న వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌ల కోసం. ఇందులో ఐటీఆర్-2తో సమానమైన మూలధన లాభాల షెడ్యూల్ ఉంటుంది.

ఐటీఆర్-4 (సుగమ్)

వ్యాపారం లేదా వృత్తిపరమైన ఆదాయం రూ.50లక్షల వరకూ (పన్ను ఆడిట్ అవసరం లేని వారు) ఉన్న వారికి, జీతం, ఒక ఇంటి ఆస్తి నుంచి ఆదాయం ఉన్న వారికి. ఐటీఆర్-1తో సమానమైన మూలధన లాభాల నిబంధనలు వర్తిస్తాయి.

ఐటీఆర్-5

సంస్థలు, ఎల్‌ఎల్‌పీలు, సహకార సంఘాలు, ఇతర సంఘాల కోసం. మూలధన లాభాల షెడ్యూల్ ఐటీఆర్-2, ఐటీఆర్-3లతో సమానంగా ఉంటుంది.

ఐటీఆర్-6

పన్ను ఆడిట్ అవసరం లేని కంపెనీల కోసం. మూలధన లాభాల షెడ్యూల్ ఇతర ఫారాలతో సమానంగా ఉంటుంది.

ఐటీఆర్-7

ట్రస్టులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు తదితరాల కోసం.

నిపుణుల సూచనతో..

కేవలం వేతనం, వడ్డీలాంటి సాధారణ ఆదాయాలు ఉన్న వారు రిటర్నులు సులభంగానే దాఖలు చేసుకోవచ్చు. ఒకటికి మించి ఆదాయాలు ఉన్నప్పుడు, మూలధన లాభాలు, ఆస్తుల క్రయవిక్రయాల్లాంటివి ఉంటే పన్ను నిపుణులను సంప్రదించడం మంచిది. తప్పుడు ఫారాలను ఎంచుకుంటే తిరస్కరణ, జరిమానాల వంటివి ఎదురయ్యే ఆస్కారం ఉంది. మూలధన లాభాలకు సంబంధించిన కొత్త షెడ్యూల్ వల్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణుల సూచన.

జులై 31 వరకూ..

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి పోర్టల్‌కు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ అన్ని పత్రాలూ సిద్ధంగా ఉంటాయి.



# దిల్లీ క్యాపిటల్స్‌కు షాక్... ఆర్సీబీకి ఊరట

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ వారం రోజుల పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో మే 17 నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ పునఃప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఓ చేదువార్త. మిచెల్ స్టార్క్ తాను తిరిగి రావడం లేదని దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యానికి తెలిపాడు. అదే సమయంలో జోష్ హేజిల్‌వుడ్ తిరిగి వస్తుండటం ఆర్సీబీకి ఊరట కలిగిస్తోంది!

జోష్ హేజిల్‌వుడ్ మే చివరి వారంలో భారత్‌కు వస్తున్నట్లు తెలుస్తోంది. ప్లేఆఫ్స్‌నకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. మిచెల్ స్టార్క్ తిరిగి రావడంపై ముందునుంచి సందేహంగానే ఉంది. తాజాగా అతడు దీనిపై క్లారిటీ ఇచ్చాడు. తాను ఐపీఎల్‌కు అందుబాటులో ఉండటం లేదని దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యానికి తెలిపాడు. ఫ్రాంఛైజీ కూడా అతడి నిర్ణయానికి అంగీకారం తెలిపిందని వార్తలు వినిపిస్తున్నాయి. దిల్లీ జట్టు ఇప్పటికే జేక్ ఫ్రేజర్ స్థానంలో ముస్తఫిజుర్ రెహమాన్‌ను తీసుకుంది. జోష్ హేజిల్‌వుడ్ మాత్రం మరికొన్ని రోజుల్లోనే ఆర్సీబీ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది.




# దిల్లీ క్యాపిటల్స్‌కు షాక్... ఆర్సీబీకి ఊరట

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ ( వారం రోజుల పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో మే 17 నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ పునఃప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఓ చేదువార్త. మిచెల్ స్టార్క్ తాను తిరిగి రావడం లేదని దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యానికి తెలిపాడు. అదే సమయంలో జోష్ హేజిల్‌వుడ్ తిరిగి వస్తుండటం ఆర్సీబీకి (ఊరట కలిగిస్తోంది!

జోష్ హేజిల్‌వుడ్ మే చివరి వారంలో భారత్‌కు వస్తున్నట్లు తెలుస్తోంది. ప్లేఆఫ్స్‌నకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. మిచెల్ స్టార్క్ తిరిగి రావడంపై ముందునుంచి సందేహంగానే ఉంది. తాజాగా అతడు దీనిపై క్లారిటీ ఇచ్చాడు. తాను ఐపీఎల్‌కు అందుబాటులో ఉండటం లేదని దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యానికి తెలిపాడు. ఫ్రాంఛైజీ కూడా అతడి నిర్ణయానికి అంగీకారం తెలిపిందని వార్తలు వినిపిస్తున్నాయి. దిల్లీ జట్టు ఇప్పటికే జేక్ ఫ్రేజర్ స్థానంలో ముస్తఫిజుర్ రెహమాన్‌ను తీసుకుంది. జోష్ హేజిల్‌వుడ్ మాత్రం మరికొన్ని రోజుల్లోనే ఆర్సీబీ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది.


# ఐపీఎల్ రీక్యాప్: కుర్రాడి సెంచరీ.. చాహల్ హ్యాట్రిక్.. ఎన్నో ఉత్కంఠ పోర్లు..



: ఐపీఎల్ 2025 ( సీజన్ మరింత జోష్‌తో పునఃప్రారంభానికి సిద్ధమైంది. మే 17 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , కోల్‌కతా ల మధ్య పోరుతో తదుపరి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో మధ్యలోనే ఆగిపోయిన ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ ఎన్నో సంచలనాలు నమోదయ్యాయి. 14 ఏళ్ల కుర్రాడి రికార్డు సెంచరీ.. చాహల్ హ్యాట్రిక్.. ఇలా ఎన్నో అద్భుతాలు చోటుచేసుకున్నాయి. వాటిల్లో కొన్నింటిని గుర్తుచేసుకుంటే..

అంచనాలు లేకుండా.. ఆశ్చర్యపరిచి..

గత కొన్ని సీజన్లుగా ఎప్పుడూ ఎలాంటి అంచనాలు లేని జట్లు ఈ సారి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉత్తమ ప్రదర్శనతో టాప్‌లోకి దూసుకొచ్చాయి. అవే పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్. పంజాబ్ ఇప్పటి వరకూ 7 విజయాలతో ప్లేఆఫ్స్‌నకు మరింత చేరువ కాగా.. దిల్లీ కూడా ఆరు విజయాలతో రేసులో ఉంది.

కుర్రాడు కుమ్మేశాడు..

14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసి సంచలనం సృష్టించిన టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ (తొలి సీజన్‌లోనే రికార్డుల వరద పారించాడు. 2025 సీజన్ అంటేనే.. అతడి శతకమే అన్నట్లు తనదైన ముద్ర వేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ (101బీ 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్‌లు) వీర విహారం చేశాడు. 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న ఈ టీనేజర్.. 35 బంతుల్లోనే శతకం బాదేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన తొలి భారత క్రికెటర్‌గా.. ఓవరాల్‌గా గేల్ తర్వాత రెండో వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా ఎన్నో రికార్డులు నెలకొల్పాడు.

హ్యాట్రిక్ వీరుడు చాహల్..

ఈ సీజన్‌లో తొలి హ్యాట్రిక్ నమోదు చేసి.. క్లాస్ ఆటతీరే శాశ్వతమని నిరూపించాడు పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ చాహల్. చెన్నైపై ఈ ఘనత సాధించి.. ఐపీఎల్‌లో రెండుసార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన బౌలర్ల జాబితాలో చేరిపోయాడు.

సూపర్ ఓవర్.. ఉత్కంఠ పోర్లు..

ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ ఉత్కంఠ పోర్లకు కొదవేమీ లేదు. సన్ రైజర్స్ 245 పరుగులను కూడా ఛేదించి విజయం నమోదు చేయగా.. రాజస్థాన్, దిల్లీ మధ్య జరిగిన ఓ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. ఇందులో దిల్లీ విజయం నమోదు చేసి.. చివరి బంతి వరకూ పోరాడితే గెలుపు మనదే అంటూ నిరూపించింది.

అద్భుతంగా తిరిగి పుంజుకుని..

అప్పటి వరకూ ఆడిన తొలి ఐదు మ్యాచ్‌లో నాలుగు అపజయాలు నమోదు చేసిన జట్టు అది. మరోసారి పేలవ ప్రదర్శనతో నిరాశపరిచిన ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా ఆరు విజయాలు నమోదు చేసి అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి దూసుకొస్తుందని ఎవరైనా నమ్మగలరా..? ఆ జట్టే ముంబయి ఇండియన్స్. ఈ సీజన్‌లో అద్భుతంగా పుంజుకున్న ఆ జట్టు గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. అద్భుత ప్రదర్శనతో మరోసారి టైటిల్ వేటలో ముందుకుసాగుతోంది హార్దిక్ సేన.

సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..

భారత్-పాక్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఐపీఎల్‌పైనా ప్రభావం చూపించాయి. దీంతో ధర్మశాల వేదికగా ఈ నెల 8న జరిగిన మ్యాచ్ మధ్యలోనే ఆగిపోయింది. ఫ్లడ్‌లైట్లను ఆపేసి.. ప్రేక్షకులను, ఆటగాళ్లను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. ఆ తర్వాత పరిస్థితుల కారణంగా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసి తిరిగి మే 17 నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో మరోసారి అభిమానులకు క్రికెట్ మజాను పంచేందుకు ఈ పొట్టి సమరం సిద్ధమైంది. మరి ఈ పోరులో ఏ జట్టు టైటిల్ విజేతగా నిలుస్తుందో చూడాలి మరి.




# బుమ్రానా.. శుభ్‌మనా?

ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్‌ఇండియాను నడిపించేది రోహిత్ శర్మే అని ధీమాగా ఉన్నారు అభిమానులు కొన్ని రోజుల ముందు వరకు. కానీ అతను హఠాత్తుగా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ పెద్ద షాకే ఇచ్చాడు. దీంతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. రోహిత్ స్థానాన్ని ఓపెనర్ శుభ్‌మన్ గిల్ భర్తీ చేయబోతున్నట్లు ఇటీవల జోరుగా వార్తలొచ్చాయి. కానీ ఇప్పటికే నాలుగు టెస్టుల్లో జట్టును నడిపించిన ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌ను చేయాలనే డిమాండ్లు గట్టిగానే వినిపిస్తున్నాయి. బుమ్రా కూడా ఆసక్తిగానే ఉండడంతో సెలక్టర్లు అతణ్ని విస్మరించే పరిస్థితి కనిపించడం లేదు.

సాధారణంగా కెప్టెన్‌గా ఉన్న ఆటగాడు ఆ బాధ్యతల నుంచి తప్పుకొంటే వైస్ కెప్టెన్‌కి జట్టు పగ్గాలు దక్కుతాయి. కానీ ఆస్ట్రేలియా సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఉంటూ.. రోహిత్ అందుబాటులో లేని రెండు మ్యాచ్‌లకు నాయకత్వం కూడా వహించిన జస్‌ప్రీత్ బుమ్రాను నాయకత్వ బృందం నుంచి తప్పిస్తున్నట్లుగా ఇటీవల వార్తలు రావడం ఆశ్చర్యం కలిగించింది. బుమ్రా తరచూ ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొని జట్టుకు దూరమవుతుండడంతో అతణ్ని సెలక్టర్లు కెప్టెన్సీకి పరిగణించట్లేదని.. కొత్త కెప్టెన్, వైస్ కెప్టెన్‌ను ఎంచుకోవాని నిర్ణయించారని ప్రచారం జరిగింది. గతంలో వెన్ను గాయం వల్ల బుమ్రా ఏడాదికి పైగా మైదానానికి దూరమయ్యాడు. జనవరిలో ఆస్ట్రేలియాతో చివరి మ్యాచ్‌లో ఆ గాయమే తిరగబెట్టడంతో మళ్లీ నాలుగు నెలలు అందుబాటులో లేకుండా పోయాడు. భారత్‌కు మూడు ఫార్మాట్లలో అత్యంత కీలక బౌలర్ కావడంతో బుమ్రా మీద పని ఒత్తిడి తగ్గించి అతణ్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే కొన్ని మ్యాచ్‌ల తర్వాత అతడికి విశ్రాంతినివ్వడం, అప్రాధాన్య సిరీస్‌ల నుంచి పక్కన పెట్టడం చేయాలనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అతణ్ని కెప్టెన్‌గా కొనసాగించడం కష్టమన్నది టీమ్ మేనేజ్మెంట్, సెలక్టర్ల ఆలోచన. కెప్టెన్సీ అతడి మీద అదనపు ఒత్తిడికి కారణమవుతుందనే వాదన కూడా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌ను చేయాలనుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. కానీ ఈ ఆలోచనను సునీల్ గావస్కర్ సహా పలువురు మాజీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కెప్టెన్‌గా బుమ్రాను మించిన ప్రత్యామ్నాయం లేదంటున్నారు. ఇప్పటికే అతను సారథిగా నిరూపించుకున్నాడని, కెప్టెన్సీ వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నది అర్థ రహిత వాదని అని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గా ఇంకా పూర్తి స్థాయిలో నిరూపించుకోలేదని, విదేశాల్లో తన రికార్డు సాధారణమని.. అలాంటి ఆటగాడికి కెప్టెన్సీ ఇవ్వడం, అది కూడా సవాలుతో కూడిన ఇంగ్లాండ్ పర్యటనలో కావడం సరికాదనే చర్చ కూడా నడుస్తోంది. కానీ జట్టు భవిష్యత్ దృష్ట్యా గిల్‌కు సారథ్య బాధ్యతలు కట్టబెట్టడమే సరైందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఫిట్‌నెస్ విషయంలో ఎంతో అనిశ్చితి ఉన్న బుమ్రాను కెప్టెన్‌ను చేయడం సమంజసం కాదని.. నాయకుడే రెగ్యులర్‌గా మ్యాచ్‌లు ఆడలేని పరిస్థితి ఉంటే ఎలా అని ఈ వర్గం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో మరి కొన్ని రోజుల్లో ఇంగ్లాండ్‌కు జట్టును ప్రకటించనున్న సెలక్షన్ కమిటీ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# విరాట్ మానసికంగా బాగా అలసిపోయాడు: రవిశాస్త్రి



దుబాయ్: టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లి రిటైర్ కావడం తనను ఆశ్చర్యపరిచిందని టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. మరో 2-3 ఏళ్లు సుదీర్ఘ ఫార్మాట్లో ఆడే సత్తా అతడిలో ఉందని అభిప్రాయపడ్డాడు. కోహ్లి నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు అతడితో మాట్లాడానని రవిశాస్త్రి చెప్పాడు.

"రిటైర్మెంట్ గురించి కోహ్లితో మాట్లాడా. అతడు నిర్ణయాన్ని ప్రకటించడానికి వారం రోజుల ముందు అనుకుంటా. ఆటకు ఇవ్వగలిగినంత ఇచ్చానన్న స్పష్టతతో అతడు ఉన్నాడు. కోహ్లిలో ఎలాంటి విచారం లేదు'' అని అన్నాడు. ''విరాట్ నన్ను ఆశ్చర్యపరిచాడు. ఎందుకంటే అతడిలో మరో రెండు మూడేళ్లు టెస్టు క్రికెట్ ఆడగలిగే సత్తా ఉందని అనుకున్నా. కానీ అతడు శారీరకంగా ఫిట్‌గా ఉన్నా.. మానసికంగా బాగా అలసిపోయాడు" అని రవిశాస్త్రి చెప్పాడు. "సాధారణంగా ఓ ఆటగాడు తన పని పూర్తి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కోహ్లి మాత్రం జట్టు బరిలోకి దిగినప్పుడు.. అన్ని వికెట్లు తానే తీసుకోవాలి, అన్ని క్యాచ్‌లు తానే పట్టాలి, అన్ని నిర్ణయాలు తానే తీసుకోవాలి అన్నట్లు ఉంటాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే.. విశ్రాంతి తీసుకోకపోతే మానసికంగా అలసిపోక తప్పదు" అని అన్నాడు. కోహ్లి ఇంకా సాధించాల్సిందేమీ లేదని శాస్త్రి చెప్పాడు.

# మయాంక్‌కు మళ్లీ గాయం.. ఐపీఎల్ నుంచి ఔట్

%దిల్లీ: మంచి స్పీడ్‌తో అందరినీ ఆకట్టుకున్న యువ ఫాస్ట్‌బౌలర్ మయాంక్ యాదవ్ మళ్లీ గాయపడ్డాడు. వెన్ను గాయం కారణంగా అతడు మిగతా ఐపీఎల్‌కు దూరమయ్యాడు. "మయాంక్‌కు వెన్ను గాయమైంది. మిగతా ఐపీఎల్‌కు అతడు దూరమయ్యాడు" అని ఐపీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. లఖ్‌నవూ అతడి స్థానంలో విలియమ్ ఒరూర్క్ (న్యూజిలాండ్)ను తీసుకుంది. ఏడాది కాలంలో మయాంక్ గాయపడడంతో ఇది మూడోసారి. దీంతో బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఇంతకుముందు ఎన్‌సీఏ)కు చాలా ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) స్పోర్ట్స్ సైన్స్ అండ్ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో ఆరు నెలల ఉండి కోలుకున్న 22 ఏళ్ల మయాంక్.. పునరాగమనంలో ఐపీఎల్‌లో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 8 ఓవర్లలో 100 పరుగులిచ్చి రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అతడి స్పీడ్ కనీసం 15 కిలోమీటర్లు తగ్గింది. నిరుడు మార్చి 30 నుంచి మే 4 2025 మధ్య మయాంక్ 9 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 150 కిలోమీటర్ల వేగంతో బంతులేసేవాడు. గత ఏప్రిల్‌లో తొలిసారి గాయపడ్డాడు. ఆరు నెలలు ఆటకు దూరమయ్యాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యాడు.



# అమ్మ కష్టం తెలిసొచ్చింది: ‘శుభం’ ఈవెంట్‌లో సమంత

స్వీయ నిర్మాణంలో సమంత అతిథి పాత్ర పోషించిన చిత్రం ‘శుభం’గవిరెడ్డి శ్రీనివాస్, శాలిని, శ్రియ కొంతం, చరణ్ పేరి తదితర వర్ధమాన నటులతో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. ఈ హారర్ కామెడీ మూవీ ఈ నెల 9న విడుదలైన సంగతి తెలిసిందే. శుక్రవారం నిర్వహించిన సక్సెస్ ఈవెంట్ లో సమంత సహా టీమ్ పాల్గొని, సందడి చేసింది.

సమంత మాట్లాడుతూ.. “ప్రొడక్షన్ వైపు ఇంత ధైర్యంగా ఎలా వచ్చేశానా?’ అని ఇటీవల అనుకున్నా. నిర్మాతలు ఎందుకు వరసగా సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల ముఖంపై చిరునవ్వులు చూడడమే అందుకు కారణం. విద్యార్థి దశలోని సమ్మర్ హాలీడేస్ నాకు గుర్తొచ్చాయి. మా కోసం అమ్మ ఎంత కష్టపడిందో ఇప్పుడు తెలిసొచ్చింది. ‘పిల్లలు నిరుత్సాహపడకూడదు. సినిమాకి తీసుకెళ్లాలి’ అని పరితపించేది. వేం థియేటర్‌లో సినిమా చూడడం, పాప్‌కార్న్ కోసం సోదరుడితో గొడవ పడడం, చూసిన సినిమా గురించి చర్చించుకోవడం.. ఇవన్నీ నిన్న జరిగినట్టుగా ఉంది. నాటి జ్ఞాపకాలను ఫ్యామిలీ ఆడియన్స్ కోసం రీ క్రియేట్ చేయాలనిపించింది. ఆ లక్ష్యంతోనే ‘ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్’ నిర్మాణ సంస్థ నెలకొల్పా. ఓ నటిగా జీవితం హ్యాపీ. మరోవైపు సెల్ఫిష్. సెట్స్‌కు ఆఖరిగా వచ్చి.. ముందుగా వెళ్లిపోవడం (నవ్వుతూ) ఆనందం. సినిమా రివ్యూల్లో నాకు సంబంధించిన విషయాన్నే ముందుగా చదువుతా. అది స్వార్థం. కానీ, నిర్మాతగా మారాక అభిప్రాయం మారింది” అని పేర్కొన్నారు.

# కబీర్.. రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు వేచి చూస్తున్నా..: ఎన్టీఆర్


హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌కీలక పాత్రల్లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘వార్2’. అయాన్ ముఖర్జీ దర్శకుడు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని యశ్‌రాజ్ ఫిల్మ్ నిర్మిస్తోంది. కియారా అద్వాణీ కథానాయిక. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ల కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని మే 20న సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు హృతిక్ రోషన్ తెలిపారు. దీనిపై తాజాగా ఎన్టీఆర్ స్పందించారు.

సర్‌ప్రైజ్ కోసం తాను ఎదురుచూస్తున్నానని అన్నారు. అంతేకాకుండా ‘కబీర్.. నిన్ను వేటాడి నీకు ప్రత్యేక బహుమతి ఇచ్చేందుకు వేచి చూస్తున్నా” అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మే 20న ‘వార్ 2’ టీజర్ విడుదల చేసే అవకాశం ఉందని సినీ ప్రియులు భావిస్తున్నారు.



ఆగస్టు 14న ‘వార్2’ ను విడుదల చేయనున్నట్లు ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం ‘వార్’. ఈ స్పై థ్రిల్లర్ సూపర్ సక్సెస్ సాధించి బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న చిత్రమే ‘వార్2’ 2). ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి.

# యుద్ధం కోసం సిద్ధంకండి.. ‘హరిహర వీరమల్లు’ కొత్త రిలీజ్ డేట్ వచ్చేసింది..



: పవన్ కల్యాణ్‌కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం ‘హరి హర వీరమల్లు’ క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా ఫైనల్ రిలీజ్ తేదీని టీమ్ ప్రకటించింది.

ఇప్పటికే పలుమార్లు ఈ చిత్రం వాయిదా పడిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చిత్రబృందం పోస్ట్ పెట్టింది. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు వెల్లడించింది. ‘జీవితకాలపు యుద్ధానికి సిద్ధంగా ఉండండి. ధర్మం కోసం యుద్ధం ప్రారంభమవుతుంది. జూన్ 12న హరిహర వీరమల్లు రిలీజ్ కానుంది’ అంటూ పవన్ కల్యాణ్‌కు సంబంధించిన కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మొదట ఈ మూవీని మార్చి 28న విడుదల చేయాలని భావించారు. అయితే పవన్ బిజీగా ఉండడంతో దీని చిత్రీకరణ ఆలస్యం అయింది. దీంతో మే నెలకు వాయిదా వేశారు. ఇటీవల పవన్‌కు సంబంధించిన సన్నివేశాలతో పాటు షూటింగ్ మొత్తం పూర్తయిందని చిత్రబృందం తెలిపింది.

ఈ సినిమాని క్రిష్ కొంతభాగం తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రొడ్యూసర్ రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు.

# బకరా కామెడీ అన్నారు.. వాళ్ల మాటలకు నాపై నాకే జాలి వేసింది: కోన వెంకట్

‘ఢీ’, ‘దూకుడు’, ‘అదుర్స్’ వంటి చిత్రాలకు రచయితగా వ్యవహరించి ఒకానొక సమయంలో వరుస విజయాలు అందుకున్నారు ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ‘ఢీ’ తర్వాత అదే ఫార్ములాలో తాను చాలా సినిమాలు చేశానని అన్నారు. సినీ విశ్లేషకులు తనని ఎంతగానో విమర్శించారని చెప్పారు. ఆ మాటలకు తాను ఒకింత బాధ పడ్డానని తెలిపారు. ప్రస్తుతం తాను చిరంజీవి సినిమా కోసం వర్క్ చేస్తున్నానని అన్నారు.



“ఒక హీరో వేరే వాళ్ల ఇంటికి వెళ్లి.. వాళ్లను తప్పుదోవ పట్టించడం, అక్కడ వచ్చే కామెడీ.. ‘ఢీ’తో ఈ ఫార్ములా నేనే ప్రారంభించా. ఆ తర్వాత దీనిని చాలా సినిమాల్లో ఉపయోగించా. నేను రచయితగా వ్యవహరించిన సినిమాలే కాకుండా వేరే సినిమాల్లోనూ ఇదే రిపీట్ అయింది. దాంతో అప్పట్లో చాలామంది రివ్యూవర్స్ నన్ను విమర్శించారు. కోన వెంకట్ ఈ బకరా కామెడీల నుంచి ఎప్పుడు బయటకు వస్తారో అని అన్నారు. వాళ్ల మాటలకు నాపై నాకే జాలి వేసింది. కానీ, ఆ చిత్రాలన్నీ మంచి విజయాలు అందుకోవడం విశేషం. ఒకానొక సమయంలో నాక్కూడా ఆ ఫార్ములా మీద బోర్ కొట్టేసింది. ఆ ఫార్ములాలో నేను రాసిన చివరి సినిమా ‘పండగ చేస్కో’. అది కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత మళ్లీ సేమ్ ఫార్ములా రిపీట్ చేయకూడదని నిర్ణయించుకున్నా” అని కోన వెంకట్ తెలిపారు.

ప్రస్తుతం తాను చిరంజీవి - బాబీ సినిమా కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. కథ కొత్తగా ఉంటుందని.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారని చెప్పారు. దీనితోపాటు బాలీవుడ్‌లో ఓ సినిమా కోసం వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో వరుణ్‌ధావన్, అర్జున్ కపూర్, దుల్జిత్ ప్రధాన పాత్రల్లో.. 9 మంది హీరోయిన్స్ నటించనున్నారని తెలిపారు. ‘నో ఎంట్రీ’ చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా సిద్ధమవుతుందని అన్నారు.


# బకరా కామెడీ అన్నారు.. వాళ్ల మాటలకు నాపై నాకే జాలి వేసింది: కోన వెంకట్

‘ఢీ’, ‘దూకుడు’, ‘అదుర్స్’ వంటి చిత్రాలకు రచయితగా వ్యవహరించి ఒకానొక సమయంలో వరుస విజయాలు అందుకున్నారు ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ‘ఢీ’ తర్వాత అదే ఫార్ములాలో తాను చాలా సినిమాలు చేశానని అన్నారు. సినీ విశ్లేషకులు తనని ఎంతగానో విమర్శించారని చెప్పారు. ఆ మాటలకు తాను ఒకింత బాధ పడ్డానని తెలిపారు. ప్రస్తుతం తాను చిరంజీవి సినిమా కోసం వర్క్ చేస్తున్నానని అన్నారు.





“ఒక హీరో వేరే వాళ్ల ఇంటికి వెళ్లి.. వాళ్లను తప్పుదోవ పట్టించడం, అక్కడ వచ్చే కామెడీ.. ‘ఢీ’తో ఈ ఫార్ములా నేనే ప్రారంభించా. ఆ తర్వాత దీనిని చాలా సినిమాల్లో ఉపయోగించా. నేను రచయితగా వ్యవహరించిన సినిమాలే కాకుండా వేరే సినిమాల్లోనూ ఇదే రిపీట్ అయింది. దాంతో అప్పట్లో చాలామంది రివ్యూవర్స్ నన్ను విమర్శించారు. కోన వెంకట్ ఈ బకరా కామెడీల నుంచి ఎప్పుడు బయటకు వస్తారో అని అన్నారు. వాళ్ల మాటలకు నాపై నాకే జాలి వేసింది. కానీ, ఆ చిత్రాలన్నీ మంచి విజయాలు అందుకోవడం విశేషం. ఒకానొక సమయంలో నాక్కూడా ఆ ఫార్ములా మీద బోర్ కొట్టేసింది. ఆ ఫార్ములాలో నేను రాసిన చివరి సినిమా ‘పండగ చేస్కో’. అది కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత మళ్లీ సేమ్ ఫార్ములా రిపీట్ చేయకూడదని నిర్ణయించుకున్నా” అని కోన వెంకట్ తెలిపారు.

ప్రస్తుతం తాను చిరంజీవి - బాబీ సినిమా కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. కథ కొత్తగా ఉంటుందని.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారని చెప్పారు. దీనితోపాటు బాలీవుడ్‌లో ఓ సినిమా కోసం వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో వరుణ్‌ధావన్, అర్జున్ కపూర్, దుల్జిత్ ప్రధాన పాత్రల్లో.. 9 మంది హీరోయిన్స్ నటించనున్నారని తెలిపారు. ‘నో ఎంట్రీ’ చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా సిద్ధమవుతుందని అన్నారు.


# ‘రామాయణ’లో కాజల్.. ఆ పాత్ర చేయనున్నారా..?

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్‌నటి సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం ‘రామాయణ’ బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్‌గా మారింది. నటి కాజల్ అగర్వాల్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె రావణాసురుడి సతీమణి మండోదరి పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ విషయంపై ఇప్పటికే టీమ్ సంప్రదించిందని.. ఆమె సుముఖత వ్యక్తం చేశారని తెలుస్తోంది.

అంతేకాకుండా గత వారం లుక్ టెస్ట్ కూడా జరిగిందని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వార్తలు ప్రచురితమయ్యాయి. ఒకవేళ అదే కనుక నిజమైతే కన్నడ నటుడు యశ్‌కు జంటగా కాజల్‌ను ఈ సినిమాలో చూడొచ్చు. యశ్ ఇందులో రావణాసురుడిగా నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన షూట్‌లో భాగమైనట్లు వార్తలు వచ్చాయి.



దర్శకుడిగా నితేశ్ తివారీకి బాలీవుడ్‌లో మంచి పేరు ఉంది. ‘దంగల్’, ‘ఛిఛోరే’, ‘బవాల్’ వంటి చిత్రాలను ఆయన తెరకెక్కించారు. ఆయన నుంచి వస్తోన్న చిత్రం కావడంతో ‘రామాయణ’పై సినీప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా నుంచి అప్‌డేట్‌లను తెలుసుకోవాలని వారు ఎదురుచూస్తున్నారు. అయితే టీమ్ మాత్రం సినిమాకు సంబంధించిన విషయాలను ఎక్కడా రివీల్ చేయడం లేదు. యశ్ ఈ చిత్రానికి నిర్మాతగానూ వర్క్ చేస్తున్నారు.

# చర్మాన్ని యవ్వనంగా మార్చే బొటాక్స్ గురించి మీకు తెలుసా..?

: చర్మం అందంగా, యవ్వనంగా కనిపించాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. పురుష పుంగవులు ఈ విషయంలో తక్కువేమీ కాదు. అందంగా కనిపించడం కోసం ఇప్పుడు చాలా రకాల బ్యూటీ ట్రీట్‌మెంట్‌లు అందుబాటులోకి వచ్చాయి. చర్మ వైద్యుల పర్యవేక్షణలో జరిగే ఈ బ్యూటీ చికిత్సలలో బొటాక్స్ ట్రీట్‌మెంట్ కూడా ఒకటి. బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ఇంతకీ బొటాక్స్ అంటే ఏమిటి..? ఇది చర్మాన్ని యవ్వనంగా ఎలా మారుస్తుంది..? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

చర్మంలో ముడతలను, గీతలను తగ్గించడానికి ఉద్దేశించిన ఒక ప్రసిద్ధ ఇంజెక్షన్ బ్యూటీ ట్రీట్‌మెంట్‌ను బొటాక్స్ అంటారు. వైద్యులు ముందుగా ముఖంపై నంబింగ్ క్రీమ్ రాస్తారు. బొటాక్స్ చేయడానికి నిర్దేశించిన సూదిని ఉపయోగించి చర్మం మీద ఇంజెక్షన్ చేస్తారు. ఈ ప్రక్రియ 20 నిమిషాల నుంచి 30 నిమిషాల వరకు సమయం తీసుకుంటుంది.

అయితే బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకుంటే జీవితకాలం చర్మం యవ్వనంగా ఉంటుందని అనుకుంటే పొరపాటే. బొటాక్స్ ఇంజెక్షన్ ట్రీట్మెంట్ 8 నుంచి 12 నెలల వరకు ఉంటుంది. ఈ ట్రీట్‌మెంట్‌తో ప్రయోజనాలు ఉన్నట్టే ప్రతికూలతలు కూడా ఉంటాయి.



ప్రయోజనాలు..

1. బొటాక్స్ ట్రీట్‌మెంట్ చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది.

2. బొటాక్స్ ఇంజెక్షన్ ట్రీట్‌మెంట్‌ను నుదుటిపైన, కళ్ల పైన ముడతలు తగ్గించడానికి ఉపయోగిస్తారు.

3. బొటాక్స్ ట్రీట్‌మెంట్‌తో ముఖంపై అధికంగా చెమటపట్టే సమస్య కూడా తగ్గుతుంది.

4. బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల కళ్ల కింద నల్లని వలయాలు తగ్గుతాయి. కళ్ల కింది నల్లని వలయాలు తగ్గించుకోవడానికి చాలామంది బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకుంటారు.

ప్రతికూలతలు

1. బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల కొందరిలో తలనొప్పి లాంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా మైగ్రెయిన్ సమస్య ఉన్నవారిలో బొటాక్స్ ఇంజెక్షన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ.

2. ముఖం, పెదవులు, గొంతు వంటి ప్రదేశాలలో తీవ్రమైన వాపు, అలెర్జీ లాంటివి కూడా బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల వస్తాయి.

3. బొటాక్స్ ట్రీట్‌మెంట్ కొన్నిసార్లు శ్వాస సమస్యలు కలిగిస్తుంది. అయితే సమస్యకు పరిష్కారం కూడా ఉంటుంది.

ఖర్చెంత..? : బొటాక్స్ ట్రీట్‌మెంట్ ఖర్చు ఒక్కో దేశంలో ఒక్కో విధంగా ఉంటుంది. భారతదేశంలో అయితే బొటాక్స్ ట్రీట్‌మెంట్ ఖర్చు రూ.15 వేల నుంచి రూ.36 వేల మధ్య ఉంటుంది.

# డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే.. ఈ ఫుడ్ ఐటమ్స్ తప్పక తీసుకోవాల్సిందే..!

: ప్రతి ఏడాది జనం భారీ సంఖ్యలో డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ




నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

2. పొప్పడి ఆకుల రసం

పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

3. మేక పాలు

మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

4. కివీ ఫ్రూట్

డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

5. వేప ఆకులు

వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి. రోజూ ఉదయాన్నే లేత వేపాకులు తినడం ద్వారా ప్రయోజనం ఉంటుంది.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం.. సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!

శ్రావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట



చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూళీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో

సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమసీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.



# వేగంగా పెరుగుతున్న స్ట్రోక్ ముప్పు..!

ప్రపంచవ్యాప్తంగా యేటా అత్యధిక మరణాలకు గుండెజబ్బులు, స్ట్రోక్ కారణమవుతున్నాయి. ప్రస్తుత కాలంలో స్ట్రోక్ తీవ్రమైన ముప్పుగా మారింది. ఇది 30 ఏళ్లలోపు వ్యక్తులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. బ్రెయిన్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య అని.. మెదడుకు రక్తం సరఫరా చేయడంలో అంతరాయం కలిగిస్తుందని.. లేకపోతే మెదడులో రక్తస్రావానికి కారణమవుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మెదడులోని కొన్ని భాగాలకు ఆక్సిజన్ అందదని.. దాని కారణంగా మెదడులోని కణాలు చనిపోవడం ప్రారంభమవుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతక దుష్ప్రభావాలను కలిగిస్తుంది. గత దశాబ్దంలో యువతలో స్ట్రోక్ కేసులు వేగంగా పెరిగాయని అధ్యయన నివేదికలు చెబుతున్నాయి. ధూమపానం, మద్యపానం, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ కారణంగా స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుందని.. దాని బారినపడకుండా ఉండేందుకు లైఫ్‌స్టయిల్‌లో మార్పులు చేసుకోవాలని, డైట్‌ని తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన సమయంలో ఆలస్యం చేయకుండా సకాలంలో చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు.



పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానికి దూరంగా ఉంటే స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. స్ట్రోక్ ప్రాణాంతకం మాత్రమే కాదు, ప్రాణాలతో బయపడినవారు పక్షవాతం తదితర ఆరోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కూడా పక్షవాతం వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. స్ట్రోక్ లక్షణాలను ముందుగానే గుర్తించడం ముఖ్యం. ఎందుకంటే సకాలంలో చికిత్స మెదడుకు శాశ్వత నష్టాన్ని నిరోధించవచ్చు. స్ట్రోక్ ప్రధాన లక్షణాలను తెలుసుకోవడం ముఖ్యం. స్ట్రోక్ తొలి సంకేతంగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతుంటే అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నొప్పితో పాటు తరచుగా వికారం, వాంతులు, మూర్ఛ సైతం స్ట్రోక్ సంకేతం కావొచ్చని పేర్కొంటున్నారు. వెంటనే రక్తపోటును పరీక్షించుకోవాలని చెబుతున్నారు. హైబీపీ కూడా స్ట్రోక్‌కు ప్రధానంగా కారణంగా పేర్కొంటున్నారు.

తిమ్మిరి లక్షణాలు కనిపించినా..

స్ట్రోక్‌తో చేతులు, కాళ్లు బలహీనంగా ఉండడం, తిమ్మిరి అనిపిస్తుంది. శరీరంలోని ఒక భాగంలో అకస్మాత్తుగా బలహీనత ఉండడం.. తిమ్మిరి కనిపిస్తే స్ట్రోక్ సంకేతమేనని పేర్కొంటున్నారు. ముఖం, ఒక చేయి, ఒక కాలు, ముఖ్యంగా శరీరంలో ఒక వైపు జరుగుతుందని జరుగుతందని పేర్కొంటున్నారు. స్ట్రోక్ కారణంగా తల తిరగడం, సమతుల్యత కోల్పోవడం కూడా సాధారణం. అకస్మాత్తుగా తల తిరగడం, బ్యాలెన్స్ కోల్పోవడం, తలనొప్పితో పాటు నడవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఉంటే.. వెంటనే మీరు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. నడుస్తున్నప్పుడు పడిపోవడం, కాళ్లలో ఆకస్మిక బలహీనత, అస్థిరమైన నడక వంటి సంకేతాలను తీవ్రంగా పరిగణించాలని చెబుతున్నారు. ఎవరికైనా ఇలాంటి అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లి.. అవసరమైన పరీక్షలు చేయించుకొని.. చికిత్స తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నోటి దుర్వాసన ఇబ్బంది పెడుతోందా.. రోజూ ఉదయాన్నే ఈ పని చేయండి..!

మీరు ఎంత శుభ్రత పాటించినా, రోజూ ఉదయాన్నే శుభ్రంగా బ్రష్ చేసుకుంటున్నా నోటి నుంచి దుర్వాసన వస్తున్నదా..? ఈ సమస్య మీ ఒక్కరిదే కాదు. చాలా మందిని వేధిస్తున్నది. మీ నోటి దుర్వాసన కారణంగా ఎదుటి వ్యక్తులు మీకు దూరంగా ఉండి మట్లాడుతారు. ఇది మీకు అవమానంగా అనిపిస్తుంది. మరి ఇలాంటి సమస్య ఉండకూడదంటే మీరు కొన్ని చిట్కాలు పాటించాలి. దాంతో నోటి దుర్వాసన సమస్య నుంచి మీరు సులభంగా బయటపడవచ్చు.

నోటి దుర్వాసన సమస్య వేధిస్తున్నట్లయితే ఆ సమస్య పరిష్కారం కోసం రోజూ పుష్కలంగా నీళ్లు త్రాగాలి. నీళ్లు ఎక్కువగా తాగి మూత్ర విసర్జన చేస్తుండటం ద్వారా కడుపులోని మలినాలు తొలగిపోతాయి. దాంతో నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది.

లవంగం నమలాలి

ఉదయం బ్రష్ చేయగానే ఒక గ్లాస్ నీళ్లు తాగాలి. ఆ తర్వాత ఒక లవంగం నోట్లో వేసుకుని నమలాలి. ఇలా చేయడం వల్ల కూడా నోటి దుర్వాసన దూరమవుతుంది. అంతేకాదు ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.

కొబ్బరి నూనె వాడాలి

నోటి దుర్వాసనను పోగొట్టడంలో కొబ్బరి నూనె కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయాన్నే నోట్లో కొద్దిగా కొబ్బరి నూనె పోసుకుని, కాసేపు పుక్కిలిపట్టి ఆ తర్వాత నోరు కడిగేసుకోండి. ఇలా చేయడంవల్ల కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది.

మస్టర్డ్ ఆయిల్‌తో మర్దన

ఆవనూనెలో ఉప్పు కలిపి వేళ్లతో చిగుళ్లను బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం ద్వారా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది. అంతేగాక మీ దంతాలు కూడా మిలమిలా మెరుస్తాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy